

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 21, సెప్టెంబర్ 2026 — 16 పేజీలు



రాష్ట్రం సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు

గణపతి హోమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

16లో



అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

రెండోసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ..

సోషల్ మీడియా ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి..సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి.

బుగ్గారం ప్రభాతవార్త రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ఇంటింటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుగ్గారం మండలంలో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినా చెక్కులను, బుగ్గారం మండలంలోని వివిధ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియమించగా నియామక పత్రాలను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం రోజున బుగ్గారం మండలం శేకల్ల గ్రామంలో అందజేశారు.



ఆసుపత్రిలో సొంత మందుల దుకాణం

ప్రిస్క్రిప్షన్‌లో అడ్డగోలు టాబ్లెట్, టానిక్‌లు

హాస్పిటల్ ఫార్మసీలో ధరల బాదుడు

డిసిపి అధికారుల పర్యవేక్షణ కరువు..!



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త: ఏ చిన్న వ్యాధి వచ్చిన హాస్పిటల్ కి వెళ్లి డాక్టర్ కు చూపించు కోవడం ప్రజలకు పరిపాటిగా మారింది. ఆసుపత్రికి వెళ్ళగానే రిసెప్షన్ లో కన్సల్టేషన్ ఫీజు నుంచి మొదలు మందులు కొనేంత వరకు ఆ రోగి నుంచి యాజ మాన్యం అడ్డగోలుగా వసూలు చేస్తుంది. కన్స ల్టేషన్, రోగ నిర్ధారణ పరీక్షలకు వసూలు చేసే ఫీజు ఒక ఎత్తు అయితే, ఫార్మసీలో మందుల బిల్లు మరొక ఎత్తు అవు తుంది. డాక్టర్ రాసిన మందులు ప్రిస్క్రిప్షన్ తో ప్రభుత్వ అనుమతి కలిగిన ఏ ఫార్మసీ షాప్ లో అయినా కొనుక్కునే స్వేచ్ఛ రోగికి ఉంటుంది. కానీ ఆసుపత్రి సిబ్బంది మాత్రం వారి సొంత ఆసుపత్రిలో ఉన్న మందుల దుకా ణంలోనే కొనాలని ఒత్తిడి చేస్తారు.

మందులు కొనాల్సిందే(నా?)!

2లో



పోటీనా..

రాజకీయ పునరాగమనమా?

రామగుండంలో మళ్లీ సోమారపు చర్చ..!

15లో

గోదావరిఖని,
ప్రభాతవార్త: రామగుండం నియోజకవర్గ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పేరు మరోసారి చర్చకు వస్తోంది. 2029 అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ.. ఆయన మళ్లీ ఎన్నికల బరిలో ఉంటారా? ఉంటే ఏ పార్టీ తరఫు? లేక స్వతంత్రంగా పోటీ చేస్తారా? అనే అంశాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే.. ఇది కేవలం ఒక మాజీ ఎమ్మెల్యే పునరా గమన అంశం మాత్రమే కాదు. సింగరేణి కార్మిక రాజకీయాలు, మారుతున్న ఓటర్ల ప్రాధాన్యతలు, ప్రధాన పార్టీల స్థానిక సమీకరణాలు, గత ఎన్నికల ఫలితాలు.. అన్నీ కలిసే ఈ చర్చకు ప్రాధాన్యం కల్పిస్తున్నాయి.

- 2029 బరిలో దిగితే లెక్కలు మారతాయా?
- సింగరేణి కార్మిక వర్గమే కీలక భూమి
- మూడు పార్టీల మధ్య కొత్త సమీకరణాలకు ఆస్కారం
- 2023 ఫలితం చూపిన వాస్తవం వేరు

2లో

రామగుండంలో మళ్లీ సోమారపు చర్చ

2029 బరిలో దిగితే లెక్కలు మారతాయా?

సింగరేణి కార్మిక వర్గమే కీలక భూమి

మూడు పార్టీల మధ్య కొత్త సమీకరణాలకు ఆస్కారం

2023 ఫలితం చూపిన వాస్తవం వేరు

పోటీనా.. రాజకీయ పునరాగమనమా?

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నియోజకవర్గ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పేరు మరోసారి చర్చకు వస్తోంది. 2029 అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ.. ఆయన మళ్లీ ఎన్నికల బరిలో ఉంటారా? ఉంటే ఏ పార్టీ తరఫు? లేక స్వతంత్రంగా పోటీ చేస్తారా? అనే అంశాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే.. ఇది కేవలం ఒక మాజీ ఎమ్మెల్యే పునరాగమన అంశం మాత్రమే కాదు. సింగరేణి కార్మిక రాజకీయాలు, మారుతున్న ఓటర్ల ప్రాధాన్యతలు, ప్రధాన పార్టీల స్థానిక సమీకరణాలు, గత ఎన్నికల ఫలితాలు.. అన్నీ కలిసే ఈ చర్చకు ప్రాధాన్యం కల్పిస్తున్నాయి.

కార్మిక క్షేత్రమే కీలకం...

రామగుండం రాజకీయాలపై సింగరేణి ప్రభావం ప్రత్యేకం. గనులు, కార్మిక కాలనీలు, ఉద్యోగుల కుటుంబాలు, అనుబంధ వ్యాపార వర్గాలు నియోజకవర్గ సామాజిక-రాజకీయ ముఖచిత్రంలో కీలక భాగం. కార్మిక సంఘాల రాజకీయ ప్రభావం కూడా దీన్ని మరింత ప్రత్యేకంగా మారుస్తుంది. ప్రస్తుతం సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల అంశం మరోసారి చర్చలోకి వచ్చింది. ఏఐటీయూసీ గుర్తింపు సంఘం కాలపరిమితి ముగియనున్న నేపథ్యంలో ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్, హెచ్ఎంఎస్, ఇతర సంఘాలు ఎన్నికల కోసం డిమాండ్ చేస్తున్నాయి. ఎన్నికల నిర్వహణ అంశం కోర్టు పరిధిలో ఉందన్న చర్చ కూడా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కార్మిక సమస్యలపై ఎవరు ఎంత బలంగా నిలబడతారన్నది భవిష్యత్ రాజకీయాల్లో ప్రాధాన్యం పొందవచ్చు. సోమారపు గతంలో సింగరేణి కార్మిక రాజకీయాలతో అనుబంధం కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందినా.. పాత సంబంధాలు నేటి ఓటుగా మారుతాయని ముందుగానే నిర్ధారించడం సాధ్యం కాదు. ప్రస్తుతం కార్మికుల సమస్యలు, సంఘాల బలం, నాయకత్వంపై వారి అభిప్రాయాలు మారిన పరిస్థితుల్లో.. ఆ పాత అనుబంధాలను తిరిగి రాజకీయ బలంగా మలచడం ఆయన ముందున్న సవాలుగా మారనుంది.

2023 ఫలితం చెప్పిన పాఠం....

సోమారపు రాజకీయ బలాన్ని అంచనా వేయడానికి 2023 ఎన్నికల ఫలితమే ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న ముఖ్యమైన కొలమానం. ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ 92,227 ఓట్లు సాధించి విజయం సాధించగా.. బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు 35,433 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణికి 12,966 ఓట్లు లభించాయి. సోమారపు సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా 4,048 ఓట్లు సాధించారు. అంటే గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన నాయకుడి వ్యక్తిగత పరిచయాలు 2023లో గణనీయమైన ఓటు స్థావరంగా మారలేదన్నది గణాంకాలు చెబుతున్నాయి. అదే సమయంలో 2014లో సోమారపు సత్యనారాయణ బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన విషయం కూడా ఆయన రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమైన మలుపు. కాబట్టి 2029లో ఆయన పోటీ చేస్తే.. గత ప్రభావాన్ని మాత్రమే నమ్ముకోవడం కాకుండా కొత్త ఓటర్లతో సంబంధాలు, క్షేత్రస్థాయి యంత్రాంగం, పార్టీ బలం, స్థానిక సమస్యలపై స్పష్టమైన వైఖరి వంటి అంశాలను తిరిగి నిర్మించుకోవాల్సి ఉంటుంది.

మారుతున్న ఓటరు.. కొత్త లెక్కలు...

రామగుండం రాజకీయాల్లో మరో ముఖ్యమైన మార్పు ఓటర్ల ప్రాధాన్యతల్లో కనిపిస్తోంది. స్థానిక ఉపాధి, పారిశ్రామిక కాలుష్యం, సింగరేణి ఉద్యోగాలు, పరిశ్రమల్లో స్థానికులకు అవకాశాలు, పట్టణ మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, గృహాలు వంటి అంశాలు ప్రజా చర్చలో ఉన్నాయి.ఇటీవల నియోజకవర్గ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కూడా రాజకీయంగా చర్చనీయాంశమైంది. ముసాయిదా జాబితాలో ఓటర్ల సంఖ్య తగ్గిందని, వేలాది మందికి నోటీసులు జారీ అయ్యాయని వార్తలు వచ్చాయి. అధికార పార్టీ బూత్ స్థాయిలో దీనిపై దృష్టి సారించగా.. విపక్షాల నుంచి కూడా దీనిపై స్పందన అవసరమనే చర్చ మొదలైంది. మరోవైపు కాంగ్రెస్ ప్రస్తుత ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నియోజకవర్గంలో తన రాజకీయ పట్టు కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ తన పాత బలాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలో ఉంది. బీజేపీ కూడా స్థానిక సమస్యలపై కార్యక్రమాలు నిర్వహిస్తోంది. సోమారపు కుటుంబానికి చెందిన సోమారపు లావణ్య తదితరులు బీజేపీ వేదికగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కార్యక్రమాలు నిర్వహించారు.దీంతో 2029 నాటికి ప్రధాన పార్టీల్లో అభ్యర్థిత్వ పోటీ, స్థానిక నాయకుల మధ్య విభేదాలు, కొత్త సామాజిక సమీకరణాలు ఎలా మారతాయన్నది కూడా కీలకంగా మారనుంది...

పునరాగమనానికి పరీక్షే..

సోమారపు సత్యనారాయణ మళ్లీ పోటీ చేయాలనుకుంటే ముందుగా ఎదురయ్యేది రాజకీయ పునర్నిర్మాణ పరీక్ష. 2023లో స్వతంత్రంగా సాధించిన 4,048 ఓట్లను కనీస రాజకీయ పునాది అనుకోవాలా? లేక ఆ ఎన్నికల పరిస్థితులకు మాత్రమే పరిమితమైన ఫలితంగా చూడాలా? అన్నది భవిష్యత్ రాజకీయ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది.అలాగే ఆయన ఏ పార్టీతో కలిసి పనిచేస్తారు? స్వతంత్రంగా బరిలోకి దిగుతారా? పాత అనుచరులను ఎంతవరకు తిరిగి సమీకరిస్తారు? సింగరేణి కార్మిక వర్గంలో కొత్తగా ఏర్పడిన రాజకీయ-కార్మిక సంబంధాలను ఎలా ఎదుర్కొంటారు? యువ ఓటర్లను ఏ అంశాలతో ఆకట్టుకుంటారు? అన్న ప్రశ్నలకు సమాధానాలు ఇప్పుడే లేవు.ముఖ్యంగా 2029 ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నందున.. ప్రస్తుత ఓట్ల లెక్కలను అప్పటి ఫలితాలకు అన్వయించడం సరైంది కాదు. అప్పటివరకు రాష్ట్ర రాజకీయాలు, పార్టీలు తీసుకునే నిర్ణయాలు, స్థానిక అభివృద్ధి, సింగరేణి కార్మిక సమస్యలు, పరిశ్రమల భవిష్యత్తు, అభ్యర్థుల ఎంపిక వంటి అనేక అంశాలు మారే అవకాశం ఉంది.అందువల్ల సోమారపు సత్యనారాయణ రామగుండంలో మళ్లీ పోటీ చేస్తే ఏమవుతుంది? అన్నదానికంటే.. ఆయన తిరిగి బలమైన క్షేత్రస్థాయి రాజకీయ స్థావరాన్ని నిర్మించగలరా? అన్నదే ప్రస్తుతం అసలు ప్రశ్న.రామగుండం రాజకీయాల్లో ఆయన పేరు మళ్లీ వినిపించడం మాత్రం ఒక విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2029 ఎన్నికల సమీకరణాలు ఇప్పుడే నిర్ణయించబడకపోయినా.. పాత నాయకుల పునరాగమనం, కొత్త తరం రాజకీయాలు, సింగరేణి ప్రభావం కలిసినప్పుడు ఈ నియోజకవర్గ పోరు మరోసారి ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది.

ప్రమాదాన్ని తలపిస్తున్న విద్యుత్ తీగలు...

పగుళ్లు వచ్చిన స్తంభం!.. భారీ వాహనదారులకు, గణేష్ నిమజ్జన భక్తులకు పొంచివున్న ముప్పు....

నవరాత్రులకు ముందే చర్యలు చేపట్టాలని అధికారులకు విన్నపం..

బీర్ పూర్, ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభం ప్రజలను, వాహనదారులను నిత్యం భయాందోళనలకు గురిచేస్తున్నాయి. గ్రామంలోని కే.డీ.సీ.బీ బ్యాంక్ ఎదురుగా, ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న విద్యుత్ లైన్ వైర్లు అత్యంత తక్కువ ఎత్తులో వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు వణికిపోతున్నారు.గత అనుభవం పాఠం కావాలి:బస్టాండ్ మెయిన్ రోడ్డు నుండి కేడీసీబీ బ్యాంక్ వరకు ఉన్న ఈ హై వోల్టేజ్ విద్యుత్ లైన్ వైర్లు రహదారిపైకి వేలాడుతున్నాయి. గత 2025 వినాయక నిమజ్జనం సమయంలోనూ స్థానిక యువత గణేశ్ విగ్రహాన్ని తీసుకెళ్తున్నప్పుడు ఈ తీగలు ఒకదానికొకటి తగిలి తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితి విషమించడంతో దాదాపు గంటసేపు విద్యుత్ సరఫరాను నిలిపివేయాల్సి వచ్చింది. అప్పట్లో అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఈసారి నవరాత్రుల వేళ మళ్లీ అలాంటి ఘటనే పునరావృతమైతే పరిస్థితి ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.ధాన్యం లారీలకు, భారీ వాహనాలకు నిత్య గండం:ఈ రహదారి తుంగూరు గ్రామానికి ప్రధాన మార్గమే కాకుండా, రాయికల్ మండలానికి, కట్కాపూర్ వైపు వెళ్లే భారీ వాహనాలకు ముఖ్య కూడలిగా ఉంది. ధాన్యం లోడుతో వెళ్లే లారీలు, ఇతర భారీ వాహనాలు వెళ్లేటప్పుడు ఈ హై వోల్టేజ్ వైర్లు వాహనాలకు అతి సమీపంగా తాకుతూ వెళ్తున్నాయి. ఏమాత్రం తేడా వచ్చినా భారీ అగ్నిప్రమాదం జరిగి, ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కూలిపోయే స్థితిలో ఎలక్ట్రిక్ స్తంభం:తీగలే కాకుండా, ఈ కనెక్షన్ ఉన్న ఎలక్ట్రిక్ స్తంభం కూడా తీవ్రంగా పగుళ్లు బారి ఎప్పుడు కూలిపోతుందో తెలియని స్థితిలో ఉంది. ఈ విషయం గురించి గతంలో పత్రికలలో వచ్చిన తర్వాత ఇప్పటికే పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోకుండా వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎలక్ట్రికల్ ఇంజనీరు వచ్చి స్తంభాన్ని పరిశీలించి మార్పులు చేస్తా అన్నారు కానీ ఇంతవరకు అక్కడ ఎటువంటి పనులు చేపట్టలేదని ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఎలక్ట్రికల్ అధికారులు వ్యవహరిస్తున్నారు అని స్థానికులు వాపోతున్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దానికి బాధ్యులు ఎవరు అని ప్రజలు నిలదీస్తున్నారు.నవరాత్రులకు ముందే స్పందించాలి:రానున్న వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపుల కంటే ముందే ఎలక్ట్రికల్ అధికారులు తక్షణమే స్పందించి వేలాడుతున్న హై వోల్టేజ్ వైర్ల ఎత్తును పెంచాలని లేదా వాటిని ప్రత్యామ్నాయ మార్గం గుండా డైవర్ట్ చేయాలని కోరుతున్నారు. అలాగే పగుళ్లు వచ్చిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే, ప్రాణనష్టం సంభవించక ముందే విద్యుత్ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తుంగూరు గ్రామ ప్రజలు, యువకులు కోరుతున్నారు.







మందులు కొనాల్సిందే(నా?)!

ఆసుపత్రిలో సొంత మందుల దుకాణం

ప్రిస్క్రిప్షన్‌లో అడ్డగోలు టాబ్లెట్, టానిక్‌లు

హాస్పిటల్ ఫార్మసీలో ధరల బాదుడు

డిసిఏ అధికారుల పర్యవేక్షణ కరువు

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : ఏ చిన్న వ్యాధి వచ్చిన హాస్పిటల్ కి వెళ్లి డాక్టర్ కు చూపించుకోవడం ప్రజలకు పరిపాటిగా మారింది. ఆసుపత్రికి వెళ్ళగానే రిసెప్షన్ లో కన్సల్టేషన్ ఫీజు నుంచి మొదలు మందులు కొనేంతవరకు ఆ రోగి నుంచి యాజమాన్యం అడ్డగోలుగా వసూలు చేస్తుంది. కన్సల్టేషన్, రోగ నిర్ధారణ పరీక్షలకు వసూలు చేసే ఫీజు ఒక ఎత్తు అయితే, ఫార్మసీలో మందుల బిల్లు మరొక ఎత్తు అవుతుంది.

ఆసుపత్రిలో సొంత మందుల దుకాణం....

డాక్టర్ రాసిన మందులు ప్రిస్క్రిప్షన్ తో ప్రభుత్వ అనుమతి కలిగిన ఏ ఫార్మసీ షాప్ లో అయినా కొనుక్కునే స్వేచ్ఛ రోగికి ఉంటుంది. కానీ ఆసుపత్రి సిబ్బంది మాత్రం వారి సొంత ఆసుపత్రిలో ఉన్న మందుల దుకాణంలోనే కొనాలని ఒత్తిడి చేస్తారు. డాక్టర్ చెప్పిన మందులు బయట ఎక్కడ దొరకవు అని, బయట ఫార్మాసిలలో కొనే మందులతో రోగాలు నయం కావని సిబ్బంది భయపెట్టడంతో గత్యంతరం లేక అదే ఆసుపత్రిలో, ఫార్మసీ నిర్వాహకులు చెప్పిన ధరకే మందులు కొనాల్సి వస్తుంది.

ప్రిస్క్రిప్షన్ లో అడ్డగోలు టాబ్లెట్, టానిక్‌లు.....

చిన్న ఆరోగ్య సమస్య వచ్చిందని ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్ కు చూపించుకుంటే చాలు అడ్డగోలు మందులు రాస్తున్నారు. అవసరం లేకపోయినప్పటికీ, కచ్చితంగా వాడాల్సిన మందులతో పాటు, అనవసరమైన మందులు కూడా రాస్తున్నారు. ప్రిస్క్రిప్షన్ లో అనవసరమైన టాబ్లెట్ లు, టానిక్ లు, ఇంజక్షన్ లు తో నిండి ఉంటున్నాయి. వ్యాధి నయం కావాలనే ఆలోచనలతో డాక్టర్ రాసిన మందులు అన్నీ రోగులు కొనాల్సి వస్తుంది. రోగి తన ఆరోగ్యం కంటే ఏది ముఖ్యం కాదని భావించి తన జేబును గుల్ల చేసుకుంటారు.

హాస్పిటల్ ఫార్మసీలో ధరల బాదుడు....

డాక్టర్ రాసిన మందులు అదే ఫార్మసీలో కొనాల్సివస్తే ఫార్మసీ నిర్వాహకులు చెప్పిన ధర కచ్చితంగా చెల్లించాల్సి వస్తోంది. హాస్పిటల్ తో సంబంధం లేకుండా నిర్వహించే ఫార్మసీలలో మందులపై ఉన్న గరిష్ట చిల్లర ధరలో పదిహేను నుంచి ముప్పై శాతం వరకు డిస్కౌంట్ లభిస్తుంది. కానీ ఆసుపత్రిలో నిర్వహించే ఫార్మసీలలో ఒక్క రూపాయి కూడా తగ్గింపు ఉండదు. ఇలా ఓపెన్ గానే ఆసుపత్రి యాజమాన్యం మందుల దందా నిర్వహిస్తోంది.

డిసిఏ అధికారుల పర్యవేక్షణ కరువు....

ఫార్మసీలపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఏ) పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. సంబంధిత శాఖకు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్, డ్రగ్ ఇన్స్పెక్టర్‌లు ఫార్మసీలను తనిఖీ చేయడం లేదు. తద్వారా ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాల ఫార్మసీ వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతోంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ఫార్మసీల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



ప్రేమ, ఈర్ష్యే కారణంగానే యువతి హత్య...

సాంకేతికతతో ఇద్దరు నిందితుల గుర్తింపు, అరెస్ట్

అరెస్ట్ వివరాలను వెల్లడించిన పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రేమ, ఈర్ష్యే కారణంగానే యువతి హత్య జరిగిందని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 12న నమోదైన యువతి అనుమానాస్పద మృతి కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారని వెల్లడించారు. ఏసీపీ మడత రమేష్ శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేపట్టి సీసీ కెమెరాలు, కాల్ డేటా వంటి సాంకేతిక ఆధారాల ద్వారా నిందితులను పట్టుకున్నారని తెలిపారు. సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకుడు జెట్టి నవీన్ కుమార్, జీడీకే 2 అండ్ 2ఎ ఇన్‌క్లైన్ గని ఓవర్‌మన్ బొమ్మకంటి రవికుమార్ ఈ కేసులో ప్రమేయం ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. నిందితుల నుంచి ఎకోస్పోర్ట్ కారు, రెండు ఫోన్లు, ఒక ట్యాబ్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గతనెల 12న గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువతి ఆసుపత్రిలో మృతి చెందిన ఉదంతంపై కేసు నమోదు చేసి పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలు, కాల్ రికార్డులను విశ్లేషించి నిందితుల పాత్రను నిర్ధారించారని తెలిపారు. ఇప్పటికే వివాహం జరిగి కుటుంబానికి దూరంగా ఉంటున్న నవీన్ కుమార్‌కు, కళాశాలలో చదువుతున్న యువతితో పరిచయం ఏర్పడిందని, ఆమె రవికుమార్తో సన్నిహితంగా ఉండటాన్ని ఓర్వలేక నవీన్ కారులో పురుగుల మందు



బలవంతంగా తాగించి హత్య చేశాడని వివరించారు. ఆ తర్వాత ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నించి, వైద్యం అందించడంలో ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశాడని, కారును కడిగి ఆధారాలు మాయం చేసేందుకు యత్నించాడని చెప్పారు. మృతురాలు శిక్షణ నిమిత్తం గోదావరిఖనికి వచ్చిన సమయంలో రవికుమార్ ఆమెతో పరిచయం పెంచుకుని సన్నిహితంగా మెలిగినట్లు, అనంతరం ఆమె ఇష్టానికి విరుద్ధంగా శారీరక సంబంధానికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై పోలీసులు తదుపరి దర్యాప్తు చేస్తున్నామని, అలాగే మృతురాలు సింగరేణి అధికారులకు సమర్పించిన దరఖాస్తు,ఆ దరఖాస్తుపై తీసుకున్న చర్యలు, సింగరేణి అధికారుల నిర్లక్ష్యానికి సంబంధించిన ఆరోపణలు, రవికుమార్‌పై వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. కేసులో ఇప్పటివరకు సేకరించిన సాంకేతిక, ఇతర ఆధారాల ఆధారంగా తదుపరి దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఈ సమావేశంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లాలో కలకలం

గ్యాస్ కట్టర్లతో వరుస ఎస్‌బీఐ ఏటీఎంల ధ్వంసం..

రూ. 15 లక్షల నగదు అపహరణ!

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : కరీంనగర్ జిల్లా పరిధిలో అంతరాష్ట్ర దుండగుల ముఠా అర్ధరాత్రి వేళ వరుస చోరీలకు పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పక్కా ప్రణాళికతో వచ్చిన ఈ ముఠా, కరీంనగర్ రూరల్ పరిధిలోని తిమ్మాపూర్ స్టేజీ వద్ద ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంను, ఆ తర్వాత దుర్శేడ్ వద్ద ఉన్న మరో ఎస్‌బీఐ ఏటీఎంను లక్ష్యంగా చేసుకుంది. గ్యాస్ కట్టర్లతో మిషన్లను ధ్వంసం చేసి దాదాపు రూ. 15 లక్షల నగదుతో పరారయ్యారు.

గ్యాస్ కట్టర్లు, స్ప్రేలతో పక్కా ప్లాన్: పోలీసుల కథనం ప్రకారం.. ఈ దొంగల ముఠా తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో స్కార్పియో వాహనంలో పెద్దపల్లి వైపు నుండి వచ్చింది. ఆధారాలు లభించకుండా ఉండేందుకు తిమ్మాపూర్ ఏటీఎంలోని సీసీ కెమెరాలపై నల్లటి స్ప్రే చల్లారు. అనంతరం గ్యాస్ కట్టర్లతో ఏటీఎం మిషన్‌ను కట్ చేసి రూ. 7,13,400 నగదును దోచుకెళ్లారు.

తిమ్మాపూర్ చోరీ అనంతరం తిరిగి పెద్దపల్లి వైపు వెళ్తూ, మార్గమధ్యలోని దుర్శేడ్ ఎస్‌బీఐ ఏటీఎంను కూడా అదే శైలిలో గ్యాస్ కట్టర్లతో ధ్వంసం చేసి మిగిలిన నగదును అపహరించారు. రెండు ఏటీఎంలలో కలిపి మొత్తం రూ. 15 లక్షల వరకు నగదు చోరీకి గురైనట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ ముఠా ఇతర రాష్ట్రాలకు చెందినదిగా అనుమానిస్తున్నారు.

రంగంలోకి క్లూస్ టీమ్, ప్రత్యేక బృందాలు: ఆదివారం ఉదయం వాకింగ్ వెళ్తున్న స్థానికులు ఏటీఎం మిషన్లు ధ్వంసమై ఉండటాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న కరీంనగర్ రూరల్, తిమ్మాపూర్ పోలీసులు సంఘటనా స్థలాలకు చేరుకుని పరిశీలించారు.

క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించిన పోలీసులు.. ప్రధాన రహదారులలోని సీసీటీవీ ఫుటేజీలను జల్లెడ పడుతున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని, దర్యాప్తును వేగవంతం చేయడానికి ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించినట్లు అధికారులు తెలిపారు.కాగా ఎటిఎం లో కి ప్రవేశించడానికి ఆడవేశం తో హెల్మెట్,ముసుగు ధరించి సి సి కెమెరాలో పేస్ లు రికార్డ్ కాకుండా స్ప్రే కొట్టి దొంగ తనం చేసి నట్లుగా పోలీసులు తెలిపారు. మరోకోణం లో పాతనేరాస్తులే అయి ఉంటారని రూరల్ ఏ సి పి విజయకుమార్ అన్నారు.





పెద్దపల్లిలో రోడ్డు ప్రమాదం..

లారీ రూపంలో ముంచుకొచ్చిన మృత్యువు..

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి భూమ్‌నగర్ నివాసి బరిదల ఆనంద్ (39) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఆదివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఆనంద్ తన ఛార్జింగ్ స్కూటీపై కమాన్ చౌరస్తా వైపు నుండి కునారం చౌరస్తా వైపు వెళ్తున్నారు. ఇండియన్ బంక్ వద్దకు చేరుకునేసరికి, కరీంనగర్ వైపు నుండి గోదావరిఖని వైపు వెళ్తున్న ఎపి 16 టిజి 9468 నంబర్ గల లారీ డ్రైవర్ కాసిపేట సతీష్ వాహనాన్ని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ స్కూటీని వెనకాల నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆనంద్ స్కూటీతో సహా కిందపడగా, లారీ వెనుక టైరు ఆయన తలపై నుండి ఎక్కడంతో తీవ్ర రక్తగాయమై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు పెద్దపల్లి కునారం చౌరస్తా వద్ద ప్రైవేట్ అపోలో డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన భార్య శారద నర్సుగా పనిచేస్తుండగా, వారికి ఒక కుమారులు ఉన్నారు. మృతుని తండ్రి మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పెద్దపల్లి టౌన్ ఎస్సై కే. నరేష్ తెలిపారు.



పిడుగుపాటుకు గేదే మృతి

బోరున విలపించిన కుటుంబ సభ్యులు మరిమడ్లలో ఘటన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: మండలంలోని మరిమడ్ల గ్రామంలో సకినాల నరేష్ అనే రైతుకు చెందిన పాడి గేదే పిడుగు పాటుకు మృతిచెందింది. రోజువారిగా గ్రామశివారులోని వ్యవసాయక్షేత్రంలో మేత కోసం కట్టి వేసి ఉంచారు. ఈక్రమంలో ఆదివారం మధ్యాహ్న సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురియగా పిడుగు పాటుకు గురయ్యింది. సదరు రైతు సాయంత్రం వేళలో తీసుకురావడానికి వెళ్లే సరికి గేదే మృతిచెంది ఉంది. దీంతో మృతిచెందిన గేదేను చూసి రైతు కుటుంబ సభ్యులు బోరున విలపించారు. సుమారు రూ.80వేల వరకు నష్టపోయినట్లు బాధిత రైతు వాపోయారు. ప్రభుత్వం బాధిత రైతుకు తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు, బాధిత రైతు కోరుతున్నారు.



నేరాలు-దారుణాలు



తిమ్మాపూర్ ఎస్‌బిఐ ఏటీఎంలో భారీ చోరీ

రూ.7,13,400 నగదు అపహరణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ స్టేజీ వద్ద గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.పక్కా పథకం ప్రకారమే దొంగల ముఠా ఏటీఎంను ధ్వంసం చేసి నగదు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. అర్ధరాత్రి దుండగులు ఏటీఎంలోకి ప్రవేశించి, ఆధారాలు దొరకకుండా ఉండేందుకు ఏటీఎం లోపల ఉన్న సీసీ కెమెరాలపై నల్లటి స్ప్రే కొట్టారు. అనంతరం గ్యాస్ కట్టర్లతో ఏటీఎంను కట్ చేసి నగదు దోచుకొని పరారయ్యారు. ఆదివారం ఉదయం వాకింగ్ కు వెళుతున్న స్థానికులు ఏటీఎం మిషన్ ధ్వంసమై ఉండటాన్ని గమనించి, లోపల చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తో కలిపి ఆధారాలు సేకరించారు. దుండగులు స్కార్పియో వాహనంలో వచ్చి అతి తక్కువ సమయంలో చోరీ చేసి పారిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఏటీఎం పరిసర ప్రాంతాల్లోని, రహదారిపై ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఏటీఎంలో రూ. 7 లక్షల 13 వేల 400 నగదు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు.

కారు ఢీకొని మహిళ మృతి



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ హెచ్ 1 ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ముగ్ధంపూర్ గ్రామానికి చెందిన దాడి శారద (50), కూతట్ల కనుకమ్మ రోడ్డు పక్కన నిలబడి ఉండగా, గోదావరిఖని వైపు నుంచి అతివేగంగా వచ్చిన బ్రెజ్జా కారు వారిని ఢీకొట్టింది. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శారద మృతి చెందింది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. పరారీలో ఉన్న కారు డ్రైవర్ కోసం దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు.

పిడుగు పాటుకు గొర్రెలు మృతి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని రామారావుపల్లె గ్రామంలో పిడుగు పాటుకు 12గొర్రెలు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెలితే.. గ్రామానికి చెందిన చిలివేరి మహేందర్ కు చెందిన గొర్రెలు భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో ఇంటికి సమీపంలో వేప చెట్టుకింద సేదతీరుతుండగా.. ఒక్కసారి పిడుగు చెట్టుకు వేయడంతో గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయని.. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు రూ. 2లక్షల వరకు ఉంటుందని బాధితుడు మహేందర్ వాపోయాడు. బాధితుడికి ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కేజీబీవీ హాస్టల్ ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని కేజీబీవీ హాస్టల్ నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని అదృశ్యమైన ఘటనపై పోత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నెల 20న తెల్లవారుజామున హాస్టల్ నుంచి విద్యార్థిని కనిపించకుండా పోయినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఉదయం సుమారు 3.40 గంటల సమయంలో స్నానానికి వెళ్తున్న ఆమెను చివరిసారిగా చూడగా, ఉదయం 9 గంటలకు టిఫిన్ సమయంలో కనిపించకపోవడంతో విషయాన్ని తల్లిదండ్రులకు తెలుపగా తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సై సన్నత్ రెడ్డి కేసు నమోదు చేసి విద్యార్థిని ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

కోరుట్ల పట్టణంలో వినూత్న రూపాల్లో కొలువుదీరిన గణనాథులు

కోరుట్ల, ప్రభాతవార్త :







వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణంలో ఈ యేడు ప్రత్యేకంగా వినూత్న రూపాలతో, అలంకరణలతో గణనాథులు కొలువు దీరాయి. పట్టణంలోని అయ్యప్ప గుట్ట కాలనీలో భగత్ యువసేన, బిలాల్ పురాలో టీం గజముఖ వారియర్స్ యువసేన లయన్స్, విగ్నేశ్వర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో విభిన్న ఆకృతుల్లో ప్రతిష్టించిన వాటిలో పర్యావరణ పరిరక్షణ, పోలియో చుక్కల ఆవశ్యకత తెలియజేసే విధంగా గణనాథులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయ్యప్ప గుట్ట కాలనీలో సైకిల్ విడిభాగాల రూపంతో గణపతి, బిలాల్ పుర లో 108 సెల్ ఫోన్లతో వినాయకుడు, తిన్నావా తోట వాడలో 3016 మట్టి ప్రమిదలతో తయారుచేసిన గణనాథుడు, ఆనంద్ నగర్ లో అట్టముక్కల వినాయకుడు, పోచమ్మ వీధిలో కాశీ విభూది లంబోదరుడు వంటి వాటితో ప్రత్యేకంగా వినాయకులను నెలకొల్పగా పెద్ద ఎత్తున భక్తులు వినాయకులను చూసి, దర్శించుకుని ఆనందం వ్యక్తం చేశారు . ఈ సంవత్సరం పెద్ద ఎత్తున వినాయకులను కోరుట్లలో నెలకొల్పగా పలు వినాయక మండపాల వద్ద భారీ పరిమాణంలో ఉన్న వినాయకులను ప్రతిష్టించారు. ఈ వినాయకుల ప్రతిష్టాపనతో కోరుట్ల పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. సాయంత్రం వేళ ప్రజలు తమ పిల్లాపాపలతో ప్రతి ఒక్క వినాయకుని తిలకించి మొక్కలు తీర్చుకుంటున్నారు.

మేడిపల్లి పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ రాములు

సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి



మేడిపల్లిభీమారం, ప్రభాతవార్త : ఉమ్మడి మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ ఏ. రాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, వివిధ విభాగాల పనితీరును పరిశీలించిన ఆయన, సిబ్బంది తో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. సమాజంలో రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని డీఎస్పీ సూచించారు. మోసపోయిన బాధితులకు తక్షణమే సాంకేతిక సహకారం అందిస్తూ, ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న గణేష్ నవరాత్రులు, నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులతో సమన్వయం పాటిస్తూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలతో స్టేషన్‌కు వచ్చే ప్రజలతో పోలీసులు గౌరవంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. వారి సమస్యలను ఓపికగా విని త్వరితగతిన న్యాయం అందించి నప్పుడే పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన జిల్లా అథ్లెటిక్స్ పోటీలు



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని మినీ స్టేడియం లో జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి 12వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు పెద్దపీట వేస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి ఖేల్ ఇండియా పోటీలు రావడంతో క్రీడాకారులకు క్రీడలపై ఆసక్తి పెరుగు తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని చిన్నచిన్న ఆటలతో అథ్లెటిక్స్ పట్ల దృష్టి సారించేలా ప్రోత్సహించాలని చదువుతోపాటు విద్యార్థికి ఇష్టమైన రంగాన్ని ఎంచుకునే అవకాశం ఉపాధ్యాయులు కల్పించాలని, తరగతి గదులకు పరిమితం కాకుండా, ఛలో మైదాన్ ఆటలు ద్వారా చిన్నారులు వాటిపై దృష్టి సారిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ పోటీలో 460 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం క్రీడా ఉపాధ్యాయులు కోశాధికారి, బి కొమురయ్య , రాజేష్, సిహెచ్ శంకర్, సాగర్, వినోద్, ఎం. రాజు, కార్తీక్, శ్రీలత, జగిత్యాల జిల్లా వ్యాయామ సంఘం అధ్యక్షులు,నవీన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

గణనాథుడి పూజ లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కోరుట్ల పట్టణంలో వెలసిన గణనాథులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పూజలు నిర్వహించారు. పట్టణంలోని 23వ వార్డులో బెజ్జరపు భారద్వాజ ఆధ్వర్యంలో టీచర్స్ క్లబ్ రోడ్లో, ఛాంపియన్స్ యూత్ ఆధ్వర్యంలో జవహర్ రోడ్డు లో వైశ్య సంగం ఆధ్వర్యంలో ఈ నిర్వహించిన కార్యక్రమాల లో పట్టణ మున్సిపల్ చైర్మన్ శ తిరుమల వసంత గంగాధర్, జువ్వాడి కృష్ణారావు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎడ్ల రమేష్, చిట్టి మిల్లి రంజిత్ గుప్తా, ఎంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల వార్త



బక్కురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దానం చేసిన యువరైతు



మేడిపల్లి, ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు వేల్పుల శ్రీనివాస్ కు ఆదివారం గుండె శాస్త్ర చికిత్సకు అత్యవసరంగా రక్తం అవసరం అని వైద్యులు సూచించగా కుటుంబ సభ్యులు, స్నేహితులు బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ ను సంప్రదించగా బక్కురు ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సూచన మేరకు భీమారం మండలం కమ్మరి పేట గ్రామానికి చెందిన యువ రైతు అడువాల రమేష్ రక్తదానం చేశారు. అత్యవసర క్లిష్ట పరిస్థితుల్లో రక్తదానం చేసిన రమేష్ ను బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్,శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు, పలువురు రాజకీయ నాయకులు, అభినందించారు. నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడంలో ముందుండాలని, రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి ఎంతో అవసరమన్నారు.

పిడుగు పాటుకు 15 గొర్రెలు మృతి



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : కోరుట్ల మండలంలోని రామారావు పల్లె గ్రామానికి చెందిన చిలువేరి మహేష్ కు చెందిన గొర్రెల మందపై పిడుగు పడటంతో సుమారు 15 గొర్రెలు మృతి చెందాయి. పిడుగు పాటుకు దాదాపు రూ.2 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. తీవ్రంగా నష్టపోయిన మహేష్ ను ప్రభుత్వం స్పందించి పిడుగు పాటుతో మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం అందించాలని బాధిత కుటుంబం ఆడుకోవాలని వేడుకున్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామానికి యువ యూత్ బాటలు



భీమారం, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామంలో యువ యూత్ సభ్యులు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు సొంత నిధులతో కొనుగోలు చేసిన స్టీల్ ప్లేట్లు, గ్లాసులను గ్రామంలో జరిగే అన్ని శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలకు ఉచితంగా అందిస్తామని ప్రకటించడం గర్వకారణమన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని, గ్రామస్థులంతా స్టీల్ సామాగ్రినే వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చిన యువ యూత్ సభ్యులను, ఇందుకు విశేష కృషి చేసిన మ్యాకల మహేందర్‌ను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలోని ఇతర యువజన సంఘాలు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజకీయ రగడ.. అభివృద్ధికి అడ్డుగోడ!

విభేదాల నీడలో రాయికల్ అభివృద్ధి?
12 వార్డుల్లో పనులకు ఆటంకాలపై పట్టణంలో చర్చ
ఎమ్మెల్యే-మున్సిపల్ పాలకవర్గం సమన్వయంపై ప్రశ్నలు
రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలని ప్రజల ఆకాంక్ష



రాయికల్, ప్రభాతవార్త: రాయికల్ పట్టణ అభివృద్ధిలో రాజకీయ విభేదాలు ప్రభావం చూపుతున్నాయా? స్థానిక ఎమ్మెల్యేకు, మున్సిపల్ పాలకవర్గానికి మధ్య ఆశించిన స్థాయిలో సమన్వయం లేకపోవడంతో అభివృద్ధి పనులపై ప్రభావం పడుతోందా? అన్న చర్చ పట్టణంలో మొదలైంది. మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల పనులు చేపట్టాల్సి ఉండగా.. ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయంపై నెలకొంటున్న సందేహాలు చర్చనీయాంశంగా మారాయి.

కార్యక్రమాల్లో కనిపించని భాగస్వామ్యం

స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజాప్రతినిధులు, సర్పంచులు హాజరవుతున్నప్పటికీ.. మున్సిపల్ పాలకవర్గానికి చెందిన కొందరు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని స్థానికంగా చర్చ జరుగుతోంది. పట్టణానికి సంబంధించిన అధికారిక కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు ఆహ్వానాలు అందుతున్నాయా? ప్రోటోకాల్ ప్రకారం వారికి సమాచారం ఇస్తున్నారా? అన్న అంశాలపైనా ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అయితే దీనికి రాజకీయ విభేదాలే కారణమా? లేక అధికారుల మధ్య సమన్వయ లోపమా? అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పట్టణవాసులు అంటున్నారు.

సమన్వయం లేకుంటే నష్టపోయేది ప్రజలే

మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ప్రజల అవసరాల ఆధారంగా జరగాల్సి ఉండగా.. రాజకీయ భేదాభిప్రాయాలు వాటికి అడ్డంకిగా మారకూడదని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఒకే పట్టణంలో ఎమ్మెల్యే, మున్సిపల్ పాలక వర్గం, అధికారులు కలిసి పనిచేసినప్పుడే నిధుల సమీకరణ నుంచి పనుల అమలు వరకు వేగం పెరుగుతుందని పేర్కొంటున్నారు.అభివృద్ధి కార్యక్రమాల ఆహ్వానాలు, అధికారిక ప్రోటోకాల్, పనుల ఎంపిక, నిధుల వినియోగం, అమలు వంటి అంశాల్లో స్పష్టమైన విధానం ఉండాలని కోరుతున్నారు. ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

12 వార్డుల్లో సమస్యలెన్నో..

రాయికల్ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో ప్రజలు పలు మౌలిక వసతుల సమస్యలను ఎదుర్కొంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.ప్రజల రోజువారీ సమస్యలకు పరిష్కారం చూపాల్సిన సమయంలో ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపంపై చర్చ జరగడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏ పార్టీ తరఫున పోటీ చేసినా.. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులుగా పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెబుతున్నారు.

ప్రోటోకాల్‌పై స్పష్టత ఏదీ?

అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంపై కూడా ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కార్యక్రమాల నిర్వహణలో ఎవరికి ఆహ్వానం పంపాలి? అధికారిక కార్యక్రమాల్లో ఎవరికి ఏ ప్రాధాన్యం ఇవ్వాలి? అన్న విషయాల్లో అధికారులు స్పష్టమైన నిబంధనలు పాటించాల్సి ఉందని పట్టణవాసులు కోరుతున్నారు.ఒకవేళ ఆహ్వానాల విషయంలో లోపాలుంటే వాటిని అధికారులు సరిదిద్దుకోవాలని, రాజకీయ కారణాలతో ఎవరైనా దూరంగా ఉంటే ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమన్వయంతో ముందుకు రావాలని కోరుతున్నారు.

కలిసి కూర్చుంటే.. పరిష్కారం సాధ్యమే!

పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. 12 వార్డుల్లో ఉన్న సమస్యలను వార్డుల వారీగా గుర్తించి.. అత్యవసర సమస్యలు, దీర్ఘకాలిక అవసరాలు అంటూ ప్రాధాన్యత క్రమంలో విభజించి కార్యాచరణ రూపొందించాలని సూచిస్తున్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు, ప్రభుత్వ పథకాలు, మున్సిపల్ వనరులను సమన్వయం చేసుకుని వినియోగిస్తే పట్టణ సమస్యలను దశలవారీగా పరిష్కరించవచ్చని అంటున్నారు.

అభివృద్ధి విషయంలో ఒక్కటవ్వాలి

రాజకీయాల్లో విభేదాలు సహజమే అయినా.. ప్రజా సమస్యల పరిష్కారంలో వాటికి చోటు ఉండకూడదని రాయికల్ ప్రజలు కోరుతున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతి ప్రజాప్రతినిధికి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించాలని, అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను పాటించాలని, అభివృద్ధి పనుల్లో రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నేతన్నలకు అండగా రేవంత్ రెడ్డి సర్కారు

సీఎం సభను విజయవంతం చేయాలి
రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
ఘనంగా చేనేత వస్త్ర వ్యాపార సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : నేతన్నలకు అండగా రేవంత్ రెడ్డి సర్కారు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు... ఆదివారం సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ సిరిసిల్ల చేనేత రంగానికి, నేతన్నలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. చేనేత వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, నేతన్నలకు చేతినిండా పని కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గతంలో సిరిసిల్ల నియోజకవర్గం నుంచి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పలువురికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న సభను విజయవంతం చేయాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ముఖ్యంగా చేనేత రంగానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు వివరించాలని కోరారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, చేనేత వస్త్ర వ్యాపార సంఘ అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, ప్రధాన కార్యదర్శి శ్రీ గాదె విష్ణు, ఉపాధ్యక్షుడు గౌడరాజు, సహాయ కార్యదర్శి బొడ్డు శ్రీధర్, కోశాధికారి సామల శ్రీనివాస్ పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు







చిత్రలేఖనంలో చిన్నారుల ప్రతిభ

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: ఎన్‌టీపీసీ జ్యోతినగర్‌లోని సచ్ దేవ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ పాఠశాలలో ఆదివారం చిత్రలేఖన పోటీ నిర్వహించారు. రామగుండం పరిసర ప్రాంతాల పలు పాఠశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. దీపప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.ఎన్‌టీపీసీ దీప్తి మహిళా సమితి సంక్షేమ బాధ్యులు అనుపమ అగర్వాల్, మానవ వనరుల విభాగం సీనియర్ మేనేజర్ స్నేహలత గుమ్‌గావ్‌కర్ హాజరయ్యారు. విద్యార్థులను నాలుగు విభాగాలుగా విభజించి పోటీలు నిర్వహించగా, ప్రతి విభాగంలో పది బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల మధ్య విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది.



ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సోదరభావాన్ని నవరాత్రి ఉత్సవాలు పెంపొందిస్తాయి

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పటేల్

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మికతతోపాటు ఐక్యత, సోదర భావాన్ని గణపతి నవరాత్రి ఉత్సవాలు పెంపొందిస్తాయని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పటేల్ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి 3వ వార్డు ఐటిఐ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథున్ని ఆయన, కౌన్సిలర్ కమల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో పెద్దపల్లి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గణేష్ నవరాత్రి వేడుకలు కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కౌన్సిలర్ కమల్‌ను సన్మానించారు. అనంతరం గీతాపారయణం ఆలకించి, అన్నప్రసాద కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిరల్ మొల్మూరి కమల్, మాజీ కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి, రమేష్, మహేందర్ తదితరులున్నారు.

అర్ధరాత్రి ఇసుక తోడేళ్లు..!

కనగర్తి మూలవాగు నుంచి అక్రమ ఇసుక రవాణా
రైతుల బోరు మోటర్లు, పైపులైన్లు ధ్వంసం
పట్టించుకోని అధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కనగర్తి మూలవాగు నుంచి అర్ధరాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలింపు కొనసాగుతున్నట్లు రైతులు పేర్కొన్నారు. రాత్రివేళల్లో వాహనాలతో వాగులోకి చేరుకుని అక్రమ ఇసుక రవాణాదారులు ఇష్టారాజ్యంగా ఇసుకను తవ్వి తరలిస్తున్నా రని వాపోయారు. దీంతో మూలవాగులోని రైతుల వ్యవసాయ బోరు మోటర్లు, పైపులైన్లు ధ్వంసమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలించడం ద్వారా రోడ్లు ధ్వంసం కావడంతో పాటు భూగర్భజలాలలు పూర్తిగా అడుగంటే పరిస్థితికి చేరుకుం టున్నాయని రైతులు తెలిపారు. ఇసుక రవాణాపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రాత్రిఎ ళ్లో వాగులో జరుగుతున్న ఇసుక తవ్వకాలు, రవాణాపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా లింగార్చన

దక్షిణ కాశీ వేములవాడ రిత్విక్కులచే లింగార్చన నిర్వహణ

కొత్తపల్లి, సెప్టెంబర్20(ప్రభాతవార్త)

శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ లో వైభవంగా లింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పరివారంతో ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లింగార్చన కార్యక్రమాన్ని వివిధ ద్రవ్యాలతో చేయడం గొప్ప ఆనవాయితీ అనీ మట్టితో లింగాలను తయారుచేసి పూజా కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్పగా వేడుక అని పేర్కొన్నారు ప్రధానంగా జ్యోతిర్లింగాల క్షేత్రాలలో ప్రతి మాసశివరాత్రి కి ఈ కార్యక్రమాన్ని గొప్ప ప్రతి క్రతువుగా,.. అపూర్వమైన ఘట్టంగా భావిస్తారని రుత్విక్కులు ఉపవాసాన్ని పాటించి, సామూహికంగా జపాలు చేస్తూ మంత్రాలను పట్టిస్తూ స్వామి వారి యొక్క ఆశీస్సులు అందరికీ ఉండే విధంగా పూజా కార్యక్రమాలను చాలా గొప్పగా చేస్తారని చెప్పారు. అపూర్వ ఘట్టమైన అభిషేకాన్ని ఫల పంచామృతాలతో, పండ్ల రసాలతో చేసి వివిధ రకాల పూలతో చక్కగా అలంకరించి తద్వారా శుభ ఫలాలు కలుగుతాయని చేసే పనులను ఎదురైనటువంటి ఆటంకం సైతం అధిగమించవచ్చని . ప్రతి ఒక్కరు శక్తి కొలది ఈ పూజను చేపట్టి



ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

మెట్‌పల్లి వార్త

పౌల్ట్రీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నవీన్ రెడ్డి సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా పౌల్ట్రీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన పూడుకారపు నవీన్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల



నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అభినందించారు. ఆదివారం ఆరపేటలోని నవీన్ రెడ్డి నివాసానికి వెళ్లిన ఆయన శాలువాతో సత్కరించి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి ఎన్నిక పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పౌల్ట్రీ రంగ అభివృద్ధికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో బీజేపీ మెట్‌పల్లి పట్టణ కౌన్సిలర్లు బొడ్ల రమేష్, పూడుకారపు దివ్య కిషోర్ రెడ్డి, రాఘవ్ రెడ్డి, మాధవరెడ్డి తో పాటు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని నవీన్ రెడ్డిని అభినందించారు.

గొర్ల కాపరిని ఆదుకుంటాం

పిడుగు పాటుకు మృతి చెందిన గొర్లను పరిశీలించిన జువ్వాడి.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

పిడుగు పాటుకు మృతి చెందిన గొర్లకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందేలా చూసి,గొర్ల కాపరిని ఆదుకుంటాం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.మండలంలోని రామారావుపల్లె గ్రామంలో ఆదివారం పిడుగు పాటుకు మృతి చెందిన 12గొర్లను జువ్వాడి కృష్ణారావు సంఘటన స్థలానికి హుటా హుటిన వెళ్లి పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా పశువైద్య అధికారి తో జువ్వాడి కృష్ణారావు ఫోన్ మాట్లాడి గొర్లు మృతి చెందిన సంఘటన వివరించి, సదరు గొర్ల కాపరి చిలివేరి మహేందర్ కు నష్టపరిహారం అందించాలని కోరారు.ఆయన వెంట ఇబ్రహీంపట్నం ఏఎంసి వైస్ చైర్మన్ ఏలేటి వెంకట రెడ్డి, నాయకులు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఏలేటి మహిపాల్ రెడ్డి,డబ్బ రాజేశ్వర్,రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు



అక్షిత ఘటనలో చిక్కుముడులెన్నో?

సూసైడ్ నోట్ ఎవరు రాయించారు?

ఫిర్యాదుపై సింగరేణి ఏం చేసింది?

విషప్రయోగం ఎలా జరిగింది?

ఫోన్.. కారు.. సీసీ కెమెరాలేం చెబుతున్నాయి?

గోదావరిఖని, ప్రభాతవార్త: ;;

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో యువతి మృతి కేసు కొత్త మలుపు తిరిగింది. తొలుత ఆత్మహత్యగా భావించిన ఘటనను హత్యగా పోలీసులు తేల్చారు. కాంట్రాక్టు లెక్చరర్ జెట్టి నవీన్‌కుమార్‌ను ప్రధాన నిందితుడిగా, సింగరేణి ఓవర్‌మ్యాన్ బొమ్మకంటి రవికుమార్‌ను మరో నిందితుడిగా అరెస్టు చేసినట్లు ప్రకటించారు. ప్రేమ, ఈర్ష్య కారణంగా నవీన్ యువతికి పురుగుల మందు బలవంతంగా తాగించి, అనంతరం ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడన్నది పోలీసుల ప్రాథమిక దర్యాప్తు సారాంశం.అయితే.. కేసు అరెస్టులతో ముగిసిపోయే వ్యవహారం కాదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే ఘటనకు ముందు యువతి సింగరేణి అధికారులకు ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు ఇప్పటికే ఆరోపించారు. ఆ ఫిర్యాదు, ఆమె రాసినట్లు చెబుతున్న లేఖ, విషప్రయోగం జరిగిన తీరు, ఆసుపత్రికి తరలింపులో జాప్యం, ఘటన తర్వాత ఆధారాలను తొలగించేందుకు జరిగినట్లు పోలీసులు చెబుతున్న ప్రయత్నాలు.. అన్నింటినీ ఒకే గొలుసుగా నిరూపించాల్సిన అవసరం ఉంది. గతంలో వెలువడిన కుటుంబ సభ్యుల వాదనల్లో సింగరేణికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు నమోదయ్యాయి.యువతి సింగరేణి ఆర్‌జీ 1 పరిధిలో ఇంటర్న్‌షిప్ చేస్తున్న సమయంలో ఓవర్‌మ్యాన్ రవికుమార్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ యాజమాన్యానికి ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఫిర్యాదును పరిశీలించిన తీరుపై కూడా వారు ప్రశ్నలు లేవనెత్తారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంస్థ వద్ద ఉన్న అసలు ఫిర్యాదు, దానిపై జరిగిన విచారణ, అధికారుల నివేదిక, తీసుకున్న చర్యలు ఏమిటన్నది ఇప్పటికీ బహిరంగంగా స్పష్టతకు రాలేదు.ఇదే ఇప్పుడు కీలక దర్యాప్తు అంశంగా మారింది. యువతి ఫిర్యాదు నిజంగా ఎప్పుడు అందింది? ఎవరికి అందింది? దాన్ని ఏ విభాగం పరిశీలించింది? ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తి వివరణ తీసుకున్నారా? ఫిర్యాదుదారురాలికి రక్షణ లేదా సహాయం కల్పించారా? ఆమె ఇంటర్న్‌షిప్ ఎందుకు నిలిచిపోయింది? వంటి ప్రశ్నలకు సంస్థాగత రికార్డులే సమాధానం చెప్పాలి.కేసులో మరో కీలక ఆధారం సూసైడ్ నోట్. గతంలో కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాల ప్రకారం.. యువతి తనపై రవికుమార్ లైంగిక దాడికి పాల్పడ్డాడని, సింగరేణి యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.తాజా పోలీసు ప్రకటన మాత్రం దీనికి భిన్నమైన కోణాన్ని ముందుకు తెచ్చింది. నవీన్ యువతితో రవికుమార్ తనపై బలాత్కారానికి పాల్పడ్డాడని రాసేలా చేసి, ఆ లేఖను ఉపయోగించి ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడని పోలీసులు చెబుతున్నారు.ఇక్కడే అత్యంత కీలకమైన ప్రశ్న మొదలవుతోంది. లేఖను ఎవరు రాశారు? యువతి స్వయంగా రాసిందా? ఒత్తిడితో రాయించారా? ఆమె చేతిరాతతో ఫోరెన్సిక్ పోలిక జరిగిందా? లేఖ రాసిన సమయంలో ఆమె శారీరక, మానసిక స్థితి ఎలా ఉంది? ఫోన్‌లో లేఖ ఫొటో తీసిన సమయం ఏది? ఈ వివరాలు కేసు దిశను నిర్ణయించగలవు.పోలీసుల ప్రకారం నవీన్ ముందుగానే పురుగుల మందు తీసుకుని, దాన్ని నీటి సీసాలో నింపుకుని కారులో పెట్టుకున్నాడు. యువతిని కారులోకి ఎక్కించుకున్న అనంతరం ఆమెతో గొడవపడి, విషాన్ని బలవంతంగా తాగించినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు చెబుతున్నారు.అయితే దీనికి వైద్యపరమైన ఆధారాలు ఏమిటన్నది కీలకం. యువతి శరీరంలో ఏ రసాయనం గుర్తించారు? అది ఏ పురుగుల మందుతో సరిపోతుంది? నోరు, గొంతు ప్రాంతాల్లో బలవంతంగా తాగించిన ఆనవాళ్లున్నాయా? కారు నుంచి, నీటి సీసా నుంచి లేదా ఇతర వస్తువుల నుంచి రసాయన అవశేషాలు లభించాయా? పోస్టుమార్టం, విషపరీక్ష నివేదికలు ఏం చెబుతున్నాయి? అన్నది స్పష్టమవ్వాలి.విషం తీసుకున్న వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లకుండా కారులో తిప్పుతూ సమయం గడిపినట్లు పోలీసులు చెబుతున్నారు. అనంతరం ఇంటికి తీసుకెళ్లి తల్లిదండ్రులను కారులో ఎక్కించుకుని ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.అయితే ఈ మొత్తం వ్యవధికి నిమిషాల వారీగా సమయరేఖ రూపొందించాల్సిన అవసరం ఉంది. యువతి విషం తీసుకున్నట్లు చెబుతున్న సమయం ఎం? మొదటిసారి ఆమె స్పృహ కోల్పోయిన సమయం? ఇంటికి చేరిన సమయం? ఆసుపత్రిలో చేర్చిన సమయం? వైద్య రికార్డుల్లో ఏముంది? వైద్యుల అభిప్రాయం ప్రకారం చికిత్స ఆలస్యం వల్ల పరిస్థితి మరింత విషమించిందా? ఇవన్నీ దర్యాప్తులో తేలాలి.ఈ కేసును ఛేదించడంలో సీసీ కెమెరాలు, కాల్‌డేటా, కాల్ రికార్డింగ్స్ కీలకంగా మారాయని పోలీసులు తెలిపారు. అందువల్ల ఇప్పుడు దర్యాప్తులో అత్యంత ముఖ్యమైనది డిజిటల్ ఆధారాల గొలుసు.ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్స్ వద్ద యువతిని కారులో ఎక్కించిన దృశ్యాల నుంచి.. ఎన్టీపీసీ, ఎఫ్‌సీఎల్, ఐఓసీ ప్రాంతాల్లో కారు కదలికలు.. ఇంటి వద్దకు చేరడం.. ఆసుపత్రికి వెళ్లడం.. అక్కడి నుంచి నిందితుడు వెళ్లిపోవడం.. అనంతరం హైదరాబాద్ వైపు కదలికలు.. ఇవన్నీ సీసీ కెమెరాలు, మొబైల్ స్థాన వివరాలు, కాల్‌డేటాతో సరిపోలాలి.యువతి ఫోన్ నుంచి తండ్రికి చేసిన కాల్ కూడా అత్యంత కీలకం. ఆ సమయంలో ఫోన్ ఎవరి చేతిలో ఉంది? మాట్లాడింది ఎవరు? కాల్ సమయం, వ్యవధి ఏమిటి? ఆ తర్వాత ఫోన్‌లో ఎలాంటి కార్యకలాపాలు జరిగాయి? సిమ్‌లు తొలగించినా ఫోన్ అంతర్గత సమాచారం, ఐఎంఈఐ, అనువర్తనాల సమాచారం, క్లౌడ్ సమాచారం ద్వారా ఏదైనా ఆధారం లభించిందా? అన్నది దర్యాప్తులో కీలకం.యువతి మృతి తర్వాత కారు కడిగి, సూసైడ్ నోట్, పురుగుల మందు సీసా, సిమ్‌లను మాయం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ చర్యలు నిజంగా ఎప్పుడు జరిగాయి? ఎక్కడ జరిగాయి? కారు కడిగిన ప్రదేశంలో సీసీ కెమెరా ఉందా? కారు కడిగినప్పటికీ ఫోరెన్సిక్ బృందం ఏమైనా అవశేషాలు సేకరించిందా? అన్నది కూడా కేసులో కీలకంగా మారనుంది....రెండు కథనాలు.. ఒకే కేసు...ఈ కేసులో ప్రస్తుతం రెండు దశల కథనాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు యువతి కుటుంబ సభ్యులు గతంలో వెల్లడించిన వివరాల్లో సింగరేణి ఇంటర్న్‌షిప్ సమయంలో వేధింపులపై ఫిర్యాదు చేసినట్లు, చర్యలు తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు తాజా పోలీసు దర్యాప్తులో ప్రేమ, ఈర్ష్యతో నవీన్ హత్యకు పాల్పడి, దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లు చెబుతున్నారు. ఈ రెండు అంశాలను అనుసంధానించే ఆధారాలే ఇప్పుడు కీలకం....తేలాల్సిన నాలుగు కీలక అంశాలు...మొదటిది.. యువతి సింగరేణికి ఇచ్చిన అసలు ఫిర్యాదులో ఏముంది?రెండోది.. సూసైడ్ నోట్ ఆమె స్వహస్తమా? లేక బలవంతంగా రాయించారా?మూడోది.. విషం బలవంతంగా తాగించినట్లు నిరూపించే వైద్య, ఫోరెన్సిక్ ఆధారాలేమిటి?నాలుగోది.. ఫోన్, సీసీ కెమెరా, కాల్‌డేటా, వాహన కదలికలు చెప్పే సమయరేఖ మొత్తం పరస్పరం సరిపోతుందా?ఈ నాలుగు ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లభిస్తేనే యువతి మృతికి దారితీసిన పరిణామాల పూర్తి క్రమం బయటపడే అవకాశం ఉంది. నిందితులపై నమోదైన ఆరోపణలు న్యాయస్థానంలో నిరూపించాల్సి ఉండగా.. సింగరేణికి ముందే ఫిర్యాదు చేసినట్లు ఉన్న రికార్డులు, దానిపై తీసుకున్న చర్యలు కూడా స్వతంత్రంగా పరిశీలించాల్సిన అంశంగా నిలిచాయి.

ఘనంగా మట్టి గణపతి నిమజ్జనం

భక్తి పాటలు, జై గణేశ్ నినాదాలతో సాగిన గణపతి ఊరేగింపు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్వాపూర్ 17వ పోలీస్ బెటాలియన్‌లో వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ఐదు



రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఐదవ రోజు శనివారం గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని బెటాలియన్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గణపతి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి నిమజ్జనానికి తరలించారు. భక్తి పాటలు, జై గణేశ్ నినాదాలతో గణపతి ఊరేగింపు ఉత్సాహంగా సాగింది.అనంతరం గణపతి విగ్రహాన్ని వెంకటాపూర్ వాగులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వినాయక నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన గణపతి లడ్డూ వేలం కార్యక్రమంలో 17వ పోలీస్ బెటాలియన్‌కు చెందిన హెడ్ క్వార్టర్స్ కంపెనీ సిబ్బంది రూ.35,000లకు గణపతి లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ వేలం కార్యక్రమంలో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఒకప్పుడు పలుకుబడి.....

నేడు కుంటుపడ్డ రైస్ మిల్ వ్యవస్థ...

ఏళ్ల నాటి చార్జీలతో విలవిల...

నిరవధికంగా ఆందోళన కొనసాగిస్తున్న రైస్ మిల్ యజమానులు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

గతంలో రైస్ మిల్ యజమాని అంటే సమాజంలో ఎంతో గౌరవం, పలుకుబడి, ప్రతిష్ట ఉండేది. తరతరాలుగా రైతుకు అండగా నిలిచి వడ్ల దంచి బియ్యం ఇచ్చే నమ్మకమైన వ్యవస్థగా మిల్లుకు పేరుండేది. అదే వ్యవస్థ నేడు కొంతమంది రైస్ మిల్ యజమానుల నిర్వాకంతో మంచిగా తరతరాలుగా రైస్ మిల్ నడుపుతున్న నిజాయితీపరులైన యజమానులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొందరు చేసిన తప్పుకు మొత్తం వ్యవస్థను దోషిగా చూడటం బాధాకరమని జిల్లా మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా గ్రామాల్లో కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు ఇచ్చి బియ్యం తీసుకునే వ్యవస్థ వచ్చింది. క్వింటాలు వడ్లకు 67 కిలోల బియ్యం ఇవ్వాలనే నిబంధన పెట్టారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో వడ్ల నాణ్యత లేక 55 కిలోల బియ్యం కూడా రావడం లేదని యజమానులు పేర్కొంటున్నారు. ఎంత చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇదే అదనుగా కొంతమంది యజమానులు ప్రభుత్వ వడ్లను అమ్ముకుని సొంతానికి వాడుకోవడంతో ప్రభుత్వం అందరి మిల్లర్లపై ఉక్కుపాదం మోపుతోంది. దీంతో తరతరాలుగా నిజాయితీగా మిల్లు నడుపుతున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 125 రైస్ మిల్లులు ఉండగా ఇందులో 35 పా రబాయిల్డ్, మిగిలినవి రా రైస్ మిల్లులు ఉన్నాయి. వీరందరికీ కలిపి తరుగుదల, మిల్లింగ్, రవాణా, డ్రైయింగ్, కస్టోడియన్ చార్జీల కింద 2014 నుంచి సుమారు రూ.20 కోట్ల వరకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. బకాయిలు అడిగితే స్పందన లేదు సరికదా, క్వింటాలు వడ్లు దంచితే ఇచ్చే రూ.10 అనేది నాలుగు దశాబ్దాల క్రితం నిర్ణయించిన ధర అని, ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో క్వింటాకు రూ.150 ఖర్చు అవుతోందని, మార్కెట్ రేటును పరిగణలోకి తీసుకోకుండా పాత ధరనే అమలు చేస్తూ ఇబ్బందికి గురిచేస్తోందని మిల్లర్లు వాపోతున్నారు. ఇటీవల సకాలంలో బియ్యం పెట్టకపోతే పెండింగ్ బియ్యంపై 25!! జరిమానా, 12!! వడ్డీతో చెల్లించాలనే నిబంధనతో మరింత భారం మోపుతున్నారు. అలాగే 100 హెచ్.పి. వరకు ఎల్.టి.గా పరిగణిస్తుండగా యాంత్రీకరణ పెరగడంతో 250 హెచ్.పి. వరకు ఎల్.టి.గానే చూడాలని, హెచ్.టి. బిల్లులు వేయవద్దని కోరుతున్నారు. తమ 13 డిమాండ్లలో ప్రధానమైన వాటిని వెంటనే పరిష్కరించి రైస్ మిల్ వ్యవస్థను దారిలో పెట్టాలని యజమానులు కోరుతున్నారు.

నేతన్నలకు అండగా రేవంత్ రెడ్డి సర్కారు

సీఎం సభను విజయవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఘనంగా చేనేత వస్త్ర వ్యాపార సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

నేతన్నలకు అండగా రేవంత్ రెడ్డి సర్కారు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు...ఆదివారం సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ సిరిసిల్ల చేనేత రంగానికి, నేతన్నలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు.



చేనేత వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, నేతన్నలకు చేతినిండా పని కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గతంలో సిరిసిల్ల నియోజకవర్గం నుంచి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పలువురికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న సభను విజయవంతం చేయాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ముఖ్యంగా చేనేత రంగానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు వివరించాలని కోరారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, చేనేత వస్త్ర వ్యాపార సంఘ అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, ప్రధాన కార్యదర్శి శ్రీ గాద విష్ణు, ఉపాధ్యక్షుడు గౌడరాజు, సహాయ కార్యదర్శి బొడ్డు శ్రీధర్, కోశాధికారి సామల శ్రీనివాస్ పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని అనంతగిరి గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానంలో ఈనెల 27న మహారుద్ర, మహాచండీ సహిత, మహాశక్తి యాగ మహోత్సవాలకు హాజరు కావాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఆదివారం ఆహ్వాన పత్రిక అందించారు.ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో దేవస్థానం చైర్మన్ కోలపురి అంతగిరి,సర్పంచ్ నవీన్,ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి మారుతిరావు తదితరులు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు.మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు,పాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త



పదేళ్లు కేసులు,ప్రివెంటివ్ అరెస్టులు భరించాం..

కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డాం..

పదవుల విషయంలో రాజకీయంగా తొక్కుతున్నారు..

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరగాలి..

తంగళ్ళపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుని ఆవేదన..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

పార్టీ జెండా భుజాన మోసి పదేళ్లు పార్టీ కోసం అష్ట కష్టాలు పడ్డాం.కేసులు,ప్రివెంటివ్ అరెస్టులు, భరించాం.పదవుల విషయంలో మాత్రం రాజకీయంగా తొక్కుతున్నారు.కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరగాలని తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పార్టీలు మారి వచ్చిన వాళ్లకి పదవులు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావని బాధను వ్యక్తం చేస్తున్నారు.కేటీఆర్ సిరిసిల్లకు వచ్చిన ప్రతిసారీ నా పై కేసులు,అర్ధరాత్రి ప్రివెంటివ్ అరెస్టులు,పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగిన రోజులు నా కుటుంబానికి తెలుసు.అయినా పార్టీని వీడలేదు అని పేర్కొన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని ఆశించానని, కానీ ఇప్పుడు కోడిపిల్లలను గద్ద తన్నుకుపోయినట్టు పదవులను ఎవరో వచ్చి తన్నుకుపోతున్నారని ఆరోపించారు.నా ఒక్కడికి కాదు,ప్రతి కార్యకర్తకు న్యాయం జరగాలి అని కాంగ్రెస్ పెద్దలను కోరారు. కార్యకర్తలే పార్టీకి కి బలం,కాంగ్రెస్ పార్టీయే నాకు ధైర్యం అంటూ సదరు నేత కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.ఈ అంశం పై జిల్లా కాంగ్రెస్ పెద్దలు,రాష్ట్ర నాయకత్వం స్పందించి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన వారికి తగు న్యాయం చేయాలని కోరారు..



వినాయక మండపాల్లో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ పూజలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని పొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాలలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారి నరేష్ గౌడ్,నాయకులు పట్నం శ్రీనివాస్,ఆకుల అనిల్,నవీన్ కుమార్,సిద్ధం నరసయ్య,పుట్ట కుమార్,సిద్ధం సాగర్, ఆకుల మహేందర్,సిద్ధం రవి చందర్,శ్రీనివాస్, మోహన్,నరేష్,నునగొండ బాలయ్య,మిట్టపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్ సహకారంతో స్వగ్రామానికి ఓల్లపు రవి పార్థివ దేహం..

ఐదు రోజుల్లోనే దుబాయ్ నుంచి తంగళ్లపల్లికి..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

దుబాయ్ లో మృతి చెందిన తంగళ్లపల్లి మండలానికి చెందిన ఓల్లపు రవి పార్థివ దేహం ఐదు రోజుల్లోనే స్వగ్రామానికి చేరుకుంది.బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ విషయాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో కేటీఆర్ సహకారంతో అత్యవసరంగా పార్థివ దేహాన్ని స్వగ్రామానికి రప్పించారు.అనంతరం పార్థివ దేహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొల్లి రామ్మోహన్,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీపీ పడిగేల మానసరాజు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బండి జగన్,ఎండీ హమీద్,ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు.కుటుంబ సభ్యులు కేటీఆర్,బొల్లి రామ్మోహన్ లకు కృతజ్ఞతలు తెలిపారు



రాజకీయ విభేదాల ముసుగులో రాయికల్ అభివృద్ధి?

12 వార్డుల్లో అభివృద్ధి పనులకు ఆటంకాలపై ప్రజల్లో చర్చ

ఎమ్మెల్యే-మున్సిపల్ పాలకవర్గం సమన్వయంపై ప్రశ్నలు

రాయికల్ ప్రభాతవార్త: రాయికల్ పట్టణ అభివృద్ధికి రాజకీయ విభేదాలు అడ్డంకిగా మారుతున్నాయా? స్థానిక ఎమ్మెల్యేకు, రాయికల్ మున్సిపల్ పాలకవర్గానికి మధ్య సమన్వయం కొరవడిందా? అన్న ప్రశ్నలు పట్టణ ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి. మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు వేగంగా సాగాల్సి ఉన్నప్పటికీ, రాజకీయ సమన్వయంపై నెలకొంటున్న అనుమానాలు అభివృద్ధి అంశాలను పక్కకు నెట్టేస్తున్నా యనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.స్థానిక ఎమ్మెల్యే నిర్వ హిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, సర్పంచులు హాజరవుతున్నప్పటికీ, మున్సిపల్ పాలకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం కనిపించడం లేదని స్థానికులు చర్చించు కుంటున్నారు. ఇదే సమయంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించబడుతున్నారా? లేదా? అనే అంశంపై కూడా స్పష్టత అవసరమని ప్రజలు అంటున్నారు.అధికారుల సమన్వయ లోపమా? రాజకీయ కారణాలా?అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం లేకపోతే చివరకు నష్టపోయేది ప్రజలేనని పట్టణవాసులు పేర్కొంటున్నారు. కార్యక్రమాల ఆహ్వానాలు, అధికారిక ప్రోటోకాల్, అభివృద్ధి పనుల అమలు విషయంలో అధికారులు స్పష్టమైన విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. ఇందులో అసలు కారణం రాజకీయ విభేదాలా, అధికారుల సమన్వయ లోపమా అన్నది సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులే స్పష్టం చేయాల్సి ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కావాలిరాయికల్ మున్సి పాలిటీలోని 12 వార్డుల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధం తదితర సమస్యలు ఉన్న నేపథ్యంలో ప్రజాప్రతినిధుల మధ్య విభేదాలకు తావులేకుండా సమష్టిగా పనిచేయాలని పట్టణ ప్రజలు కోరు తున్నారు. ఎవరు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులే కావడంతో అభివృద్ధి కార్యక్రమాల్లో అందరికీ తగిన ప్రాధాన్యం కల్పించాలని అంటున్నారు.సమన్వయంతోనే రాయికల్ ప్రగతి ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ పాలకవర్గంతో సమన్వయం చేసుకుని రాయికల్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధి కారులు, ఎమ్మెల్యే కలిసి 12 వార్డుల సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్క రించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాజకీయ విభేదాలు ఏవైనా ఉండొచ్చు... కానీ అభివృద్ధి విషయంలో మాత్రం అందరూ ఒక్కటిగా ముందుకు సాగాలని రాయికల్ ప్రజలు కోరుతున్నారు.

అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన కండ్లపల్లి విద్యార్థి భూపెల్లి వర్షిత్

ప్రతిభను గుర్తించి నగదు బహుమతి అందించిన సర్పంచ్ తోగిటి సత్త

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి, కండ్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి భూపెల్లి వర్షిత్ అథ్లెటిక్స్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి గ్రామానికి, పాఠశాలకు విశేష ఖ్యాతి తీసుకువచ్చాడు.ఈ పోటీలలో వర్షిత్ తన క్రీడా పటిమతో 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానాన్ని, 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అథ్లెటిక్స్ విభాగంలో మొత్తంగా నాలుగు బహుమతులు సాధించి క్రీడల్లో తన ప్రత్యేకతను చాటుకున్నాడు.వర్షిత్ సాధించిన విజయాన్ని గుర్తించి, ఆయనను మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ తోగిటి సత్తమ్మ విద్యార్థికి నగదు బహుమతిని అందజేసి అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుంచి



వచ్చిన వర్షిత్ భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసం వేణుగోపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని వర్షిత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

జగిత్యాల జిల్లా లీగల్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వేముల దేవేందర్ రెడ్డి ఎన్నిక

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.

తెలంగాణ లీగల్ స్టూడెంట్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కమిటీని ఆదివారం హైదరాబాద్‌లో ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు కే. బాలు నాయక్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ ఎన్. రాకేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది.సంస్థ అభివృద్ధి, న్యాయ విద్యార్థుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయంపై అవగాహన కల్పించే లక్ష్యంలో భాగంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.సంస్థపై ఉన్న నమ్మకం, విద్యార్థుల సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న వేముల దేవేందర్ రెడ్డిని జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. వారితో పాటు పలువురు సభ్యులను కూడా జిల్లా కమిటీలోకి తీసుకున్నట్లు తెలిపారు.మీరు ఇచ్చిన జిల్లా కమిటీ లిస్ట్ ని చక్కగా ఫార్మాట్



చేసాను: నూతన జిల్లా కమిటీ కార్యవర్గం వేముల దేవేందర్ రెడ్డి అధ్యక్షులు ముత్యాల రమేష్ ప్రధాన కార్యదర్శి, ఆశల రాజశేఖర్ ఉపాధ్యక్షులు,రాగిళ్ల వేణు గోపాల్ అధికార ప్రతినిధి,అబ్బు రాజేష్ మీడియా సెక్రెటరీ,పంతం సందీప్ కుమార్ జిల్లా లీగల్ అడ్వైజర్, కోణారపు ఆర్తి ట్రెజరర్ ,తిరుమణి రాజశేఖర్ జిల్లా స్పోర్ట్స్ కార్యదర్శిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జిల్లాలోని న్యాయ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

క్రీడా మైదానంలో హోరాహోరీ పోరు

రెండో రోజూ ఉత్సాహంగా కొనసాగిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలు.. నేడు కబడ్డీ, కోకో పోటీలు

కొడిమ్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు రెండో రోజూ ఉత్సాహంగా కొనసాగాయి. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి అండర్14, అండర్ 17 బాలబాలికలకు వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పోటాపోటీగా తలపడుతూ తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. మండల విద్యాధికారి శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ బూట్ల రాజమల్లయ్య మాట్లాడుతూ వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. వాలీబాల్ అండర్14, అండర్17 బాలికల విభాగాల్లో వివిధ పాఠశాలల క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. అండర్14 బాలుర విభాగంలో టీజీఎంఎస్ కొడిమ్యాల ప్రథమ స్థానం, జడ్పీహెచ్ఎస్ నమిలికొండ ద్వితీయ స్థానం సాధించాయి. అండర్ 17 బాలుర విభాగంలో సెమీ ఫైనల్ పోటీలు కొనసాగుతున్నాయి.నేడు కబడ్డీ, కోకో పోటీలు..సోమవారం అండర్14, అండర్17 బాలబాలికలకు కబడ్డీ, కోకో పోటీలు నిర్వహించనున్నారు. అలాగే అండర్17 బాలురకు వాలీబాల్ పోటీలు కొనసాగనున్నాయి. పోటీలు పూర్తయిన అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌జీఎఫ్ మాజీ కార్యదర్శి లక్ష్మీరామ్ నాయక్, ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య, శివకృష్ణ, అనూప్‌రెడ్డి, గంగాజల,హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



లోక కళ్యాణం కాంక్షిస్తూ వైభవంగా వినాయక మహారాజ్ కుంకుమార్చన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలోని రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రెడ్డి మహిళా మణులు వినాయక మహారాజ్‌కు కుంకుమ పూజను అత్యంత వైభవంగా నిర్వ హించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని,విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి కుంకు మార్చనలు జరిపారు. లోకకళ్యాణం, గ్రామాభివృద్ధి, కుటుంబాల్లో ఆయురా రోగ్యాలు సిద్ధించాలని ఆయుధపాణియైన వినాయకుని వేడుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళా నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

ప్లాస్టిక్‌ను తరిమేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ చర్లపల్లి గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పర్యావరణ ప్రేమికుడు, ఉద్యమ కారుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.గ్రామంలో నిర్వహించిన పర్యావరణ చైతన్య కార్యక్రమంలో భాగంగా ఆయన ఉచితంగా స్టీల్ ప్లేట్లు, జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి,పర్యావరణాన్ని కాపాడు కోవడానికి ప్రతి ఒక్కరూ పునర్వినియోగించగలిగే వస్తువులనే వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడిపల్లి అనితా ఆనంద్ రెడ్డి,నాగన్న మహేశ్వర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని కొనియాడుతూ నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ సురేష్‌ను సన్మానించిన తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పడాల సురేష్ తన నిజాయితీతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.రెండు రోజుల క్రితం ఆయన ఆటోలో ప్రయాణించిన ఒక మహిళ పొరపాటున అర తులం బంగారం,వెయ్యి రూపాయల నగదును మరచిపోయింది.ఆ సొత్తును గమనించిన సురేష్ వెంటనే పోలీసులకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పడాల సురేష్‌ను శాలువాతో సన్మానించి,అభినందించారు. కష్టపడి జీవించే ఆటో డ్రైవర్లలో ఇలాంటి ప్రామాణికత,నిజాయితీ ఉండటం సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ నాయకులు హరీష్,బాలే చందు తదితరులు పాల్గొని సురేష్‌ను అభినందించారు.

ఎమ్మెల్యే కవ్వంపల్లిపై రసమయి ధ్వజం

మన్నెంపల్లిలో మహిళా భవనం కూల్చివేత అన్యాయం
అధికారులతో దొంగ నివేదికలు రాయిస్తున్నారు
అభివృద్ధి చేతగాక ప్రతిపక్షాలపై రాక్షస దాడి
మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆగ్రహం

తిమ్మాపూర్, ప్రభాత వార్త



మానకొండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అభివృద్ధిని విస్మరించి చిల్లర, కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికార బలంతో అధికారులను బెదిరిస్తూ, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులపై రాజకీయ యుద్ధం చేస్తున్నారని ఆరోపించారు. తిమ్మాపూర్ మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అధికారులను బెదిరించి తప్పుడు నివేదికలు:మన్నెంపల్లి గ్రామంలో గతంలో గ్రామ పంచాయతీ తీర్మానం చేసి, కలెక్టర్ నిధులతో ఆరు గుంటల స్థలంలో మహిళా భవన నిర్మాణాన్ని ప్రారంభించామని రసమయి తెలిపారు. అయితే కాంగ్రెస్ నాయకుల కక్షతో ఆ పనులను అడ్డుకోవడమే కాకుండా, బాగున్న పాత గ్రామ పంచాయతీ భవనాన్ని కూల్చివేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. గత ఎనిమిదేళ్లుగా భవనం వాడకంలో లేదని, కూలిపోయే స్థితిలో ఉందంటూ పీఆర్ ఏఈ తప్పుడు నివేదిక తయారు చేశారని మండిపడ్డారు. మూడేళ్ల క్రితం వరకు వాడిన భవనంపై దొంగ నివేదికలిచ్చిన అధికారులపై, ప్రొటెక్షన్ ఇచ్చిన పోలీసులపై కలెక్టర్‌కు, న్యాయస్థానాలకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.35 నెలల్లో ఒక్క భవనం కట్టించావా?బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలో 89కి పైగా మహిళా సంఘ భవనాలు నిర్మించి మహిళా సాధికారతకు కృషి చేశామని గుర్తు చేశారు. ఈ 35 నెలల కాలంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి తన సొంత నిధులతో ఏ ఒక్క గ్రామంలోనైనా మహిళా భవనాన్ని కట్టించారా అని సూటిగా ప్రశ్నించారు. మహిళలను వర్గాలుగా విడదీసి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం దుర్మార్గమన్నారు.రోడ్లు వేయకపోతే ఆమరణ దీక్ష చేస్తావా?అసెంబ్లీ సాక్షి గా రోడ్ల నిర్మాణం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే, నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ప్రజలు, సర్పంచుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను మానుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు రావుల రమేష్, నాయకులు దేవేందర్ రెడ్డి, నాయకులు పొన్నం అనిల్, అశోక్ రెడ్డి, సర్పంచులు ఆంజనేయులు, తార్ల తిరుపతి, శ్రీనివాస్, ఉపసర్పంచ్ తిరుపతి, నాయకులు శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని మహిళ మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ హెచ్ 1 ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ముగ్ధంపూర్ గ్రామానికి చెందిన దాడి శారద (50), కూకట్ల కనుకమ్మ రోడ్డు పక్కన నిలబడి ఉండగా, గోదావరిఖని వైపు నుంచి అతివేగంగా వచ్చిన బ్రెజ్జా కారు వారిని ఢీకొట్టింది.గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శారద మృతి చెందింది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. పరారీలో ఉన్న కారు డ్రైవర్ కోసం దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు.

ఘనంగా లింగార్చన దక్షిణ కాశీ వేములవాడ

రిత్వికులచే లింగార్చన నిర్వహణ

కొత్తపల్లి, సెప్టెంబర్20(ప్రభాతవార్త



)శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ లో వైభవంగా లింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పరివారంతో ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లింగార్చన కార్యక్రమాన్ని వివిధ ద్రవ్యాలతో చేయడం గొప్ప ఆనవాయితీ అనీ మట్టితో లింగాలను తయారుచేసి పూజా కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్పగా వేడుక అని పేర్కొన్నారు ప్రధానంగా జ్యోతిర్లింగాల క్షేత్రాలలో ప్రతి మాసశివరాత్రి కి ఈ కార్యక్రమాన్ని గొప్ప ప్రతి క్రతువుగా,.. అపూర్వమైన ఘట్టంగా భావిస్తారని రుత్వికులు ఉపవాసాన్ని పాటించి, సామూహికంగా జపాలు చేస్తూ మంత్రాలను పట్టిస్తూ స్వామి వారి యొక్క ఆశీస్సులు అందరికీ ఉండే విధంగా పూజా కార్యక్రమాలను చాలా గొప్పగా చేస్తారని చెప్పారు. అపూర్వ ఘట్టమైన అభిషేకాన్ని ఫల పంచామృతాలతో, పండ్ల రసాలతో చేసి వివిధ రకాల పూలతో చక్కగా అలంకరించి తద్వారా శుభ ఫలాలు కలుగుతాయని చేసే పనులను ఎదురైనటువంటి ఆటంకం సైతం అధిగమించవచ్చని . ప్రతి ఒక్కరు శక్తి కొలది ఈ పూజను చేపట్టి ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్షెడ్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఆదివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇరుకుల్ల వాగు నుండి ఇసుకను తరలిస్తుండగా గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు వాహనాలను తనిఖీ చేసి పట్టుకున్నారు.ఈ ఘటనలో అక్రమ రవాణాకు పాల్పడుతున్న దుర్షెడ్ గ్రామానికి చెందిన గాజుల శివకృష్ణ, తోట వినయ్, శ్రీరామోజు తిరుపతిలపై కేసు నమోదు చేసి, 3 ట్రాక్టర్లు, ట్రైలర్లను సీజ్ చేసినట్లు రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు

దుర్షెడ్ ఎస్ బీ ఐ ఏటీఎం చోరీ కేసులో నాలుగు ప్రత్యేక బృందాల గాలింపు!

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:కరీంనగర్ రూరల్ పరిధి లోని దుర్షెడ్ గ్రామ శివారులోని ఎస్‌బీఐ ఏటీఎంలో గ్యాస్ కట్టర్‌తో ధ్వంసం చేసి రూ. 8,85,100 నగదును అపహరించిన ఘటనపై కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.సికింద్రాబాద్‌కు చెందిన 'సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్' సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. సెప్టెంబర్ 20 తెల్లవారుజామున సుమారు 3:40 గంటల ప్రాంతంలో దుండగులు ఈ చోరీకి పాల్పడ్డారు. మిషన్‌లో ఉన్న రూ. 9,84,600 నగదులో రూ. 8,85,100 ఎత్తుకెళ్లినట్లు అధికారులు తెలిపారు.కరీంనగర్ సీపీ ఆదేశాల మేరకు నిందితులను త్వరగా పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

కరీంనగర్ వార్త



స్నేహితుడి కుటుంబానికి 61వేల ఆర్థిక సాయం

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన కొయ్యడ రాజ్ కుమార్ (36)గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ, వివిధ ఆస్పత్రుల చుట్టు చికిత్స నిమిత్తం తిరిగినప్పటికీ ఫలితం లేకపోవడంతో గత వారం రోజుల కిందట చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇట్టి మరణ వార్త విన్న తోటి 200203 సంవత్సర పదవ తరగతి బ్యాచ్ క్లాస్ మేట్స్ కలిసి అత్యంత చిన్న వయస్సులో చనిపోయిన తోటి మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని నిశ్చయించుకున్నారు. అందరూ కలిసి కట్టుగా కొంత ఆత్మీయ అమౌంట్ ను కలెక్ట్ చేసిన 61వేల రూపాయల నగదును ఆదివారం మిత్రులు కలిసి మృతుడి ఇంటికి వెళ్లి అందజేశారు. మృతుడి ఇద్దరు కుమార్తెలకు కూడా భవిష్యత్తు లో తమకు తోచినంత లో మరింత సాయం చేయటానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లాస్ మేట్ మిత్రులు పడాల కైలాసం, లొకిని కుమార్,మర్రి రాజు, కన్నోజు సంతోష్, పైడిపెల్లి సంపత్, శ్యామ్, అనిల్, రాజు, అంజలి, అనిత, వాణి, రేణుక తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించిన 2002 03 సంవత్సర బ్యాచ్ పదవ తరగతి మిత్రులకు కృతజ్ఞతలు తెలిజేశారు.

నేడు దివ్యాంగుల పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ లో సోమవారం దివ్యాంగుల పిల్లలకి 0 నుండి 18 సరౌ ఉచిత ఉపకరణాల కొరకు కృత్రిమ అవయవాల తయారీ సంస్థఅలీంకో, సమగ్ర శిక్ష, కరీంనగర్ జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నారని తిమ్మాపూర్ మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ శిబిరానికి హాజరయ్యేవారు విధిగా ఆధార్ కార్డు, సదరం, యూడీఐడీ యూ డి ఐ డి ధృవీకరణ పత్రాలు, ఆహార భద్రత కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బ్యాంక్ పాస్‌బుక్ తీసుకురావాలని,క్యాంపు ద్వారా వివిధ రకాల వైకల్యాలను నిపుణులు గుర్తించి అవసరమైన ఉపకరణాలు ఉచితంగా అందిస్తారని తెలిపారు.తిమ్మాపూర్ మండలం ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు మండల ఐఈఆర్పీ రాపర్తి గణేష్ 7793986522 ను సంప్రదించాలని సూచించారు

గణేష్ మండపాలకు

బియ్యం బస్తాల విరాళం

తిమ్మాపూర్, ప్రభాత వార్త

:కరీంనగర్ కార్పొషన్ పరిధిలోని అలుగునూర్ 8వ డివిజన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 8వ డివిజన్ యువజన అధ్యక్షుడు గట్టేపల్లి దీపక్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వివిధ గణేష్ మండపాలకు బియ్యం బస్తాలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులకు బియ్యం బస్తాలను అందజేసి, గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని గట్టేపల్లి దీపక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ కల్వ మల్లేశం, డివిజన్ అధ్యక్షుడు సల్ల మహేందర్, గట్టేపల్లి రాజు, దొగ్గల అంజి, రేషావేణి వేణు, కడరి శ్యామ్, వొడ్డమాల కార్తిక్, సోల్లు శ్రీనివాస్, ఎడ్ల రాజు, చిందం చరణ్, లంక రవి, లంక అనివేష్, జాడి వంశీ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన గట్టేపల్లి దీపక్‌ను పలువురు అభినందించారు.

గణపతి నవరాత్రుల వేళ.. కమలాపూర్ మండలంలో అన్నదాన వితరణల పర్వం

కమలాపూర్: ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కమలాపూర్ మండలంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

గూడూరులో మూడు చోట్ల అన్నదానం:

గూడూరు గ్రామంలోని బీసీ కాలనీలో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడికి యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాతల సహకారంతో మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి వనజకళాధర్, కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అదేవిధంగా గ్రామంలోని బస్టాండ్ వద్ద శ్రీ గణపతి యూత్ అసోసియేషన్ మరియు కొండపాక వాడలో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద కూడా ప్రత్యేక పూజల అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

మర్రిపల్లిగూడెంలో:

మర్రిపల్లిగూడెం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసంతర్పణకు ముఖ్యఅతిథిగా ఇన్స్పెక్టర్ పులిగిల్ల నవీన్ హాజరయ్యారు. యువత భక్తిభావంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదురు కవితతిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ కేంద్రంలో:

మండల కేంద్రంలో శ్రీ విశ్వ సాయి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, సర్పంచ్ పబ్బు సతీష్, సీఐ నవీన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. బాలసాని రమేష్ గౌడ్‌లత దంపతులు అన్నప్రసాద దాతలుగా వ్యవహరించారు.



గణపతి వినాయక మండపాల వద్ద మహా అన్నదాన ప్రసాద వితరణ.....

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలతో పాటు కుంకుమ పూజలు నిర్వాహించారు. నిర్వాహకులు గణపతి మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.జమ్మికుంట బస్టాండ్ సమీపంలో శ్రీ వరసిద్ధి వినాయక మహిళా భక్త మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి మండపం వద్ద మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేకంగా నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేయగా భారీగా భక్తులు పాల్గొన్నారు. శ్రీ వరసిద్ధి వినాయక మహిళా భక్త మండలి ప్రతినిధులు గర్రెపల్లి అరుణాదేవి, గుండా కావ్య,వసుధ,గౌరిశెట్టి సుజాత, యాంసాని జ్యోతి రాణి, వసుధ, చందా గిరిజ, మద్ది వైష్ణవి, కే శ్రీదేవి, ప్రణీత, రాజేశ్వరి, మహాలక్షి ్మ, చొక్కారపు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగాజమ్మికుంట పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో శ్రీ బాలల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుని మండపం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం స్థానిక భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలల గణపతి కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.మండలంలోని మడిపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ప్రతిష్టించిన గణనాథునికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఆచరించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీకిట్టమ్మ గుడి గల్లీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గల్లీ గణేష్ యూత్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా

సంఘం గౌరవ అధ్యక్షుడు వర్ధనేని రవీందర్ రావు::

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ అండుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సంఘం, గౌరవ అధ్యక్షుడు వర్ధనేని రవీందర్ రావు స్పష్టం చేశారు. ఆదివారం హుజూరాబాద్ పట్టణంలోని వీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులు ఎవరైనా మృతి చెందితే, తన బాధ్యతగా వారి కుటుంబానికి బియ్యంతో పాటు ఇతర అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.

అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని రాజయ్య, జిల్లా అధ్యక్షుడు కే. చంద్రయ్య మాట్లాడుతూ... రిటైర్డ్ ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావాల్సిన బకాయిలను, ఈపీఎఫ్ హయ్యర్ పెన్షన్లను సాధించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నామన్నారు. 1995 తర్వాత రిటైర్డ్ అయిన కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం రూ. 15 వేల నుంచి రూ. 25 వేల వరకు హయ్యర్ పెన్షన్ పెంచినందున, దానిని ఆర్టీసీ ఉద్యోగులకు కూడా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రిటైర్డ్ కార్మికుల కుటుంబ సభ్యులకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కే. నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. చారి, అధ్యక్షుడు మార్త రవీందర్, పేరాల లక్ష్మణరావు, కార్యదర్శి ఏబి రెడ్డి, ముఖ్య సలహాదారు ఎం.ఆర్. మొగిలి, కమిటీ సభ్యులు పిఎస్ రెడ్డి, బిఆర్ మోళి, కేపి రెడ్డి, గోలి ఉపేందర్, వీడీ రెడ్డి, బత్తిని సంజీవ్, కంకల కొమురయ్య, బి. మొగిలి పాల్గొన్నారు.



22న ఉచిత సహాయక ఉపకరణాల నిర్ధారణ శిబిరం

18 ఏళ్లలోపు పిల్లలకే అవకాశం ఎంఈవో శ్రీనివాస్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత సహాయక ఉపకరణాలను అందించేందుకు సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఈనెల 22న స్థానిక బాయ్స్ హైస్కూల్‌లో ఉచిత నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు హుజూరాబాద్ ఎంఈవో వి. శ్రీనివాస్ తెలిపారు. 0 నుంచి 18 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలకు మాత్రమే ఈ శిబిరంలో అవకాశం ఉంటుందని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్, వీణవంక, సైదాపూర్, శంకరపట్నం, ఇల్లంతకుంట మండలాలకు చెందిన వారు మాత్రమే ఈ శిబిరానికి హాజరు కావాలని సూచించారు. శిబిరానికి వచ్చే విద్యార్థులు తమ వెంట సదరం సర్టిఫికెట్, యూడీఐడీ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్ కార్డుతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకురావాలని, అర్హులైన ప్రత్యేక అవసరాల పిల్లల తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంఈవో కోరారు. శిబిరానికి సంబంధించిన ఇతర వివరాలకు 8639003735 నంబర్‌ను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.



మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా రాయి శెట్టి శ్రీనివాస్.....

కార్యదర్శిగా విష్ణు ఏకగ్రీవ ఎన్నిక.

వీణవంక, ప్రభాత వార్త:

వీణ వంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా రాయి శెట్టి శ్రీనివాస్,కార్యదర్శిగా మోటము విష్ణు మూర్తులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్ శివ నాగేందర్ రెడ్డి తెలిపారు.ఆదివారం వీణవంక మండల కేంద్రంలో వీణవంక,కనపర్తి గ్రామాల మత్స్య కార్మికుల తో సహకార సంఘం పాలక వర్గం ఎన్నిక పై ఎన్నికల అధికారి సమావేశ మయ్యారు.ఈ ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా మేడవేన సాగర్,డైరెక్టర్లు కొండీళ్ల దేవేం దర్,చుక్కల దేవేందర్,చొప్పరి సతీష్, మోటాము సంపత్, రాయిశెట్టి సంపత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు,మత్స్య పారిశ్రామిక సహకార సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ,శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం నూతన కమిటీ మాట్లాడుతూ మత్స్య సహకార సంఘ బలోపేతానికి కృషి చేస్తామని



,మాకు అవకాశమిచ్చి న ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఎన్నికలో మాజీ ఎంపీటీసీ మోటము వెంకటేష్, వార్డు సభ్యులు మోటము రాజు,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మోటము శ్రీనివాస్,బీజేపీ బూత్ అధ్యక్షులు మోటము శ్రీనివాస్, వీణవంక,కనపర్తి గ్రామాల మత్స్య కారులు పాల్గొన్నారు.

ఇండియన్ హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ కౌన్సిల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మారపల్లి రాజేష్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఇండియన్ హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ కౌన్సిల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మారపల్లి రాజేష్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, ఆర్టీఐపై ప్రజల్లో అవగాహన కల్పించడం తన ప్రధాన లక్ష్యమని రాజేష్ తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ చైర్మన్ అఖిలేష్ రెడ్డి, తెలంగాణ అధ్యక్షులు బతుల శంకర్, రాష్ట్ర ఇంచార్జ్ కొంగంటి రాజ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.రాజేష్ నియామకంపై సంస్థ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.కరీంనగర్ జిల్లాలో మానవ హక్కులు, ఆర్టీఐ అవగాహన, సామాజిక న్యాయం కోసం మరింత విస్తృతంగా పనిచేస్తామని తెలిపారు.



అనారోగ్యంతో ఆశ కార్యకర్త మృతి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని దమ్మక్కపేటకు చెందిన ఆశా కార్యకర్త గుండెల్లి శ్రీలత (40) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దమ్మక్క పేట, కేసి క్యాంప్ ప్రాంతంలో 2005 సంవత్సరం విధుల్లో చేరి, మాతా శిశు సంరక్షణ సేవలు, కరోనా వంటి మహమ్మారి ప్రబలినప్పుడు మొదటి, రెండోవ విడతలో శ్రీలత ఎనలేని సేవలందించింది. వందల సంఖ్యలో పేద, మధ్య తరగతి అన్ని వర్గాల గర్భిణీలకు బాలింతలకు సేవలందించింది. ప్రభుత్వం ఆసుపత్రిలో ప్రసవాలు చేయించి మంచి పేరు తెచ్చుకున్నట్లు సహ ఉద్యోగులు పేర్కొన్నారు. 20 ఏళ్లుగా ఆశా వర్కర్ గా సేవలందించిన శ్రీలత అకాల మరణం వైద్య, ఆరోగ్యశాఖకు తీరని లోటు అని, ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు తాడూరి లత, మదీనా, అరుణ, పుష్ప, శశికళ, సరిత హాజరై వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

కౌన్సిల్ ముందుకు ఖర్చుల ఎజెండా

25న రెండో సాధారణ సమావేశం
ఫ్లడ్‌లైట్లకు రూ.22 లక్షలపై అభ్యంతరాలు
స్మార్ట్‌ఫోన్ల కొనుగోలుపైనా ప్రశ్నలు
లాప్స్ నిధులపై బాధ్యత ఎవరిదంటూ నిలదీత

గోదావరిఖని,ప్రభాత వార్త: నెలల విరామం తర్వాత రామగుండం నగర పాలక సంస్థ రెండో సాధారణ సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈనెల 25న నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు. మేయర్ పేరిట 60 మంది కార్పొరేటర్లకు ఎజెండా ప్రతులతో ఆహ్వానాలు అందాయి. మొత్తం 25 అంశాలను చేర్చారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, ప్రొటోకాల్ వివాదాలపై చర్చకు వేదికగా మారుతుందని భావించిన సభ్యులకు.. ఎజెండాలోని కొన్ని ప్రతిపాదనలు అసంతృప్తి కలిగిస్తున్నాయి. ప్రజా అవసరాల కంటే వ్యయ ప్రతిపాదనలకే ప్రాధాన్యం ఇచ్చారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఏటా అద్దే.. ఐదేళ్లలో రూ.కోటినా?సద్దుల బతుకమ్మ సందర్భంగా 60 డివిజన్లలో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటుకు రూ.22 లక్షలు ఖర్చు చేసే ప్రతిపాదనపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. గత ఏడాది ఇదే అవసరానికి సుమారు రూ.16 లక్షలు ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. అద్దెకు తీసుకోవడం కంటే సుమారు రూ.30 లక్షలతో ఫ్లడ్‌లైట్లు కొనుగోలు చేస్తే దీర్ఘకాలికంగా ప్రజాధనం ఆదా అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత ప్రతిపాదిత వ్యయంతో ఐదేళ్లలో సుమారు రూ.కోటి వరకు ఖర్చయ్యే అవకాశం ఉందని లెక్కలు వేస్తున్నారు. కొనుగోలు కంటే అద్దె విధానాన్నే ఎందుకు ఎంచుకున్నారో అధికారులు వివరించాలని కోరుతున్నారు.

ఫోన్ల కొనుగోలుపైనా అభ్యంతరాలు

60 మంది కార్పొరేటర్లకు సుమారు రూ.30 లక్షలతో స్మార్ట్‌ఫోన్ల కొనుగోలు చేసే ప్రతిపాదన కూడా చర్చకు రానుంది. ఒక్కో ఫోన్‌కు దాదాపు రూ.50 వేల వ్యయం చేయడంపై కొందరు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో మౌలిక వసతుల సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఈ ఖర్చుకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరమేమిటని ప్రశ్నిస్తున్నారు. కొనుగోలు అవసరం, ధర నిర్ణయం, వినియోగ విధానం వంటి వివరాలను కౌన్సిల్ ముందు ఉంచాలని కోరుతున్నారు. ఇదే సమయంలో బల్దియా వ్యవహారాలపై ప్రశ్నిస్తున్న కార్పొరేటర్లను మభ్యపెట్టేందుకే ఈ ప్రతిపాదన చేశారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక నిర్ధారణ లేదు.వనమహోత్సవం పేరుతో రూ.64 లక్షల కేటాయింపు, డివిజన్లలో చేతిపంపుల నిర్మాణ ప్రతిపాదనలపైనా సభ్యులు వివరాలు కోరుతున్నారు. స్థానిక నర్సరీ నిర్వహణ, మొక్కల సంరక్షణకు గతంలో చేసిన ఖర్చులు, ప్రస్తుతం ప్రతిపాదించిన నిధుల వినియోగంపై స్పష్టత ఇవ్వాలని అంటున్నారు. చేతిపంపులకు సంబంధించి అవసరమైన ప్రాంతాల గుర్తింపు, అంచనా వ్యయంపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

లాప్స్ నిధులపై విచారణకు డిమాండ్

2024లో కార్పొరేషన్‌కు కేటాయించిన కొన్ని నిధులు వినియోగం కాక లాప్స్ కావడంపైనా సభ్యులు దృష్టి సారిస్తున్నారు. అప్పట్లో చేపట్టిన పనులకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు రూ.50 లక్షలు చెల్లించే ప్రతిపాదన ఎజెండాలో ఉంది. కేటాయించిన నిధులు ఎందుకు లాప్స్ అయ్యాయి? పనులు సకాలంలో ఎందుకు పూర్తి కాలేదు? దీనికి అధికారులు, కాంట్రాక్టర్లలో ఎవరి వైఫల్యం కారణమో తేల్చాలని సభ్యులు కోరుతున్నారు. మరో నిధి నుంచి చెల్లింపులు చేయడం సరికాదని, దీనిపై విచారణ అవసరమని డిమాండ్ చేస్తున్నారు.ప్రశ్నలతో వేడెక్కేనా?నెలల తర్వాత సమావేశం కావడంతో పెండింగ్ ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపులు, అధికారుల పనితీరుపైనా సభ్యులు ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. ఎజెండాలోని వ్యయ ప్రతిపాదనలపై వివరణలు కోరడంతో సమావేశం వాడీవేడిగా సాగే అవకాశముంది. ప్రజాధనం ఖర్చు చేసే ప్రతి అంశానికి అవసరం, ప్రయోజనం, ఆర్థిక సమర్థతపై స్పష్టత ఇవ్వాలని సభ్యులు పట్టుబడితే.. 25న జరిగే సమావేశం రామగుండం బల్దియాలో కీలక చర్చకు వేదికగా మారే అవకాశం ఉంది.



వైభవంగా పూజలు.. అన్నప్రసాద వితరణ

సేవాభావానికి ప్రశంస

గోదావరిఖని, ప్రభాతవార్త: ఉమామహేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. 18వ డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాని ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు ప్రజలను ఐక్యం చేసే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో పాటు అన్నప్రసాదం అందించడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని పెంపొందించే కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జల్లి శంకర్, లక్ష్మి, నీలారపు సదానందం, రాణి, దమ్మాల శ్రీనివాస్, జ్యోతిక, శ్రీకాంత్, సంకీర్తన, ఓదేలు దుర్గ, అనిల్‌రెడ్డి, ప్రతిభ, రఘునాథ్, శాంత, రమేష్, లత, సత్తిరెడ్డి, అన్విత్‌రెడ్డి, సారయ్య, రమా, రవి, అరుణ, రాణి, అభిలాష్, ఇందిరా, వెంకన్న, అనూష, రంజిత్‌రెడ్డి, పిల్లి సుజాత, రాజేందర్, వసంత, వెంకటేష్, నెహ్రూ, జ్యోతి, లలిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : గణేష నవరాత్రులలో భాగంగా మండలంలోని గంగారం గ్రామంలో ఉన్న ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణ అలాగే ఉషన్న పల్లి గ్రామంలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆవరణలో ఉన్న గణేశమండపాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు స్థానిక మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి అన్న ప్రసాద్ దాత కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ పాల్గొని గణేషన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలో ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





కొత్తగేటు వినాయక
భక్తమండలి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: కొత్తగేటు వినాయక భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి భాగ్యలక్ష్మీ శంకరన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. వినాయక భక్తమండలి ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాన్ని కార్పొరేటర్ అభినందించారు. కార్యక్రమంలో భక్తులు, నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

లేబర్ కోడులను రద్దు చేయాలి

ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టీ. శ్రీనివాస్

ఎన్టీపీసీ ప్రభాతవార్త: కార్మికుల హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టీ. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఎన్‌టీపీసీ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం నిర్మాణ జనరల్ బాడీ సమావేశం చిలుక శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. హక్కుల సాధనకు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.అనంతరం సంఘం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా చిలుక శంకర్, అధ్యక్షుడిగా ఈ. నరేష్, ఉపాధ్యక్షుడిగా పుట్టపాక స్వామి తదితరులు ఎన్నికయ్యారు. సమావేశంలో కే. రాజన్న, ఈదునూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీయూసీఐకి చెందిన జి. సత్యనారాయణరెడ్డి, తోకల రమేష్ ఐఎఫ్‌టీయూలో చేరారు.



పెద్దపల్లి వార్త





మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన వేడుక

14వ వార్డులో కౌన్సిలర్ అస్లం పర్వేజ్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

పెద్దపల్లి, ప్రభాతవార్త: గణపతి భక్తుల కోసం నిర్వహించిన అన్నప్రసాద వితరణ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని 14వ వార్డులో కౌన్సిలర్ అస్లం పర్వేజ్ ఆధ్వర్యంలో గణపతి భక్తుల కోసం ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా తానే స్వయంగా దగ్గరుండి ఏర్పాట్లను చేపట్టారు. ఆహార పదార్థాల తయారీ మొదలుకొని భక్తులకు కంచాల్లో వడ్డించే వరకు ప్రతి ఒక్క విషయాన్ని పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులందరికీ అన్ని రకాల వసతులు అందుబాటులో ఉంచడంతో ఈ వేడుక ఎంతో ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు ప్రజలు, భక్తులు మాట్లాడుతూ, అస్లం పర్వేజ్ నేతృత్వంలో జరిగిన ఈ అన్నప్రసాదం హిందూ ముస్లిం భాయీ భాయీ అనే నినాదానికి, తెలంగాణ సంస్కృతి అయిన గంగా జమునా తెహజీబ్‌కు నిలువెత్తు రూపమని కొనియాడారు.

ప్రజాధనానికి విలువ ఇవ్వాలి



గోదావరిఖని, ప్రభాతవార్త: ఆరు నెలల తర్వాత సెప్టెంబరు 25న జరగను న్న రామగుండం కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశ ఎజెండాలో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం లేని ఖర్చులకు ప్రాధాన్యం ఇచ్చారని సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య ఆరోపించారు. సద్దుల బతుకమ్మకు ఫ్లడ్‌లైట్ల కిరాయికి రూ.22 లక్షలు కేటాయించే బదులు కొత్త లైట్లు కొనుగోలు చేయవచ్చన్నారు. కార్పొరేటర్ల సెల్‌ఫోన్లకు ప్రతిపాదించిన రూ.30 లక్షలను పేదల కోసం రూపాయి అంత్యక్రియల పథకానికి కేటా యించాలని డిమాండ్ చేశారు.వన మహోత్సవం పేరుతో రూ.64 లక్షల ప్రతిపాదనపైనా స్పష్టత ఇవ్వాలని కోరారు. 2024లో మంజూరైన రూ. 62 లక్షల నిధులు ల్యాప్స్ కావడానికి కారణాలను విచారించాలని డిమాం డ్ చేశారు. శ్మశానవాటికల అభివృద్ధి, పారిశుద్ధం వంటి ప్రజా సమస్య లను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజాధనం దుర్వినియోగం అయితే కౌన్సిల్‌లో ప్రశ్నించడంతో పాటు ప్రజల తరఫున పోరాటం చేస్తామని సూర్య హెచ్చరించారు.

విద్యార్థులకు నేడే అల్పాహార పథకం



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అల్పాహార పథకం సోమవారం (సెప్టెంబర్ 21) నుంచి ప్రారంభం కానుంది మండల కేంద్రంలో మోడల్ స్కూల్లో ఉదయం 8:30 గంటలకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని మండల విద్యాధికారి వై రమేష్ తెలిపారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడంతో పాటు, వారి శారీరక ఆరోగ్యం మరియు విద్యాభ్యాసానికి తోడ్పడేలా ప్రభుత్వం రుచికరమైన మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారాన్ని కూడా అందిస్తోంది.అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 8 గంటలకు గ్రామ పాలకవర్గం, ఏపీసి సభ్యుల ఆధ్వర్యంలో అల్పాహార పథకం ప్రారంభం కానుంది అని ఎంఈఓ తెలిపారు

విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

వర్షాలు సమృద్ధిగా కురువాలి.. పంటలు బాగా పండాలి
గణనాథున్ని వేడుకున్న : చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండేలా చూడాలంటూ వినాయకున్ని వేడుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ మేరకు ఆదివారం చొప్పదండి నియోజకవర్గం లోని చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్, కాట్నపల్లి, చాకుంట, ఆర్నకొండ, చొప్పదండి పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురియాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని ఆ విఘ్నేశ్వరుని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ నగర్ మండపం వద్ద నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మునిగాల విజయలక్ష్మి చందు, నాయకులు పెద్ది రాజేందర్ తో పాటు బొడిగె వెంకటేష్, బొడిగె అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుల భూములను ప్రభుత్వం వక్ఫ్ పరిధినుండి తొలగించాలి

రుక్మాపూర్‌లో నివాస గృహాలపై అక్రమ వక్ఫ్ నమోదును తక్షణమే తొలగించాలి
బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 18 పరిధిలోని 4 ఎకరాల నివాస స్థలాలు, గృహాలను ఎలాంటి ఆధారాలు లేకుండా వక్ఫ్ బోర్డు ఖాతాలో నమోదు చేయడం దుర్మార్గమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాగంపేట మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మండల బీజేపీ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం ఆదివారం రుక్మాపూర్ గ్రామాన్ని సందర్శించి, వక్ఫ్ నమోదు వల్ల తీవ్ర ఆందోళనలో ఉన్న బాధితులను పరామర్శించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సుమారు 60 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన అన్నంరాజు కుటుంబీకుల వద్ద దళిత, బహుజన వర్గాలకు చెందిన దాదాపు 40 మంది గ్రామస్తులు సర్వే నెంబర్ 18లోని 4 ఎకరాల భూమిని రిజిస్టర్డ్ సేల్ డీడ్ల ద్వారా కొనుగోలు చేశారని గుర్తుచేశారు. గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకుని, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించుకుని అక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వీరిలో పలువురు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఇళ్లు కూడా పొందారని పేర్కొన్నారు. ఖాస్రా పహాణీ నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చేంతవరకు రికార్డుల్లోని పట్టా, కబ్జా కాలమ్‌లలో పట్టా దారుల పేర్లే స్పష్టంగా నమోదై ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అలాంటి భూమిని 2020లో రెవెన్యూ అధికారులు ఏ ఆధారాలతో అకస్మాత్తుగా వక్ఫ్ బోర్డు ఖాతాలో చేర్చారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేని సర్వే నెంబర్ 18ని తక్షణమే వక్ఫ్ బోర్డు రికార్డుల నుంచి తొలగించి, తిరిగి బాధితుల పేర్లపైనే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని, చొప్పదండి మండల హిందూ సమాజం కూడా బాధితులకు పూర్తి మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాండ్ల సతీష్, కొలిమికుంట మాజీ ఎంపీటీసీ తోట కోటేశ్, ఎడ్ల సురేష్, దొంతిసారపు సంపత్, పెద్ది వీరేశం, ఒగ్గల తిరుపతి బాధితులు బియ్యాల వెంకటేష్, సందనవేని కొమురయ్య, దాడి మల్లయ్య, దాడి కొమురయ్య, లంక చంద్రమోళి, దాసరి చంద్రశేఖర్, మెండే మహేందర్, బొమ్మిడి వినయ్, కొండ మల్లేశం, సందనవేణి బక్కయ్య, ముద్దం చందు, కాదాసి అఖిల్, పాలకుర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదంలో మృతి చెందిన పాలసీదారుడి కుటుంబానికి రూ.10.86 లక్షల బీమా ప్రయోజనం

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని నాంసంపల్లె గ్రామానికి చెందిన పెనుకుల కొమురయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆయన 2022లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీ తీసుకున్నారు. పాలసీ నిబంధనల మేరకు ఆయన భార్య, నామినీ భాగ్యకు రూ.6.84 లక్షల యాక్సిడెంటల్ క్లైయిమ్ చెక్కును నిదీ శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. అదనంగా 134 నెలల పాటు నెలకు రూ.3,000 చొప్పున మొత్తం రూ.4.02 లక్షల పెన్షన్ అందనుంది. దీంతో కుటుంబానికి మొత్తం రూ.10.86 లక్షల బీమా ప్రయోజనం లభించనుంది. ఈ సందర్భంగా ఈడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంలో బీమా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. భవిష్యత్ ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బీమా రక్షణ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం రాకేష్, డిఎం శివకుమార్, డిఓలు గుండేటి మధు, కర్రె కుమారస్వామి, ఓజ్జే శ్రీనివాస్, సుమలత, ఎండీ షబ్బీర్, సేల్స్ ఆఫీసర్లు రవీందర్ రెడ్డి, అనగంటి శ్రీనివాస్, అరవింద్, శ్రీనివాస్, వెంకటస్వామి, చిన్నస్వామి, పూర్ణచందర్, నర్సయ్య, రాజు, మూడోతుల శ్రీనివాస్, మూడోతుల సదయ్య, సూర్యనారాయణ, మల్లేశం, ఎగ్జిక్యూటివ్స్ మహేందర్, ప్రశాంత్, సాయి, హరీష్, మారుతీ, శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దుర్వెడ్ ఎస్ బీ ఐ ఏటీఎం చోరీ కేసులో నాలుగు ప్రత్యేక బృందాల గాలింపు!

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ రూరల్ పరిధి లోని దుర్వెడ్ గ్రామ శివారులోని ఎస్‌బీఐ ఏటీఎంలో గ్యాస్ కట్టర్‌తో ధ్వంసం చేసి రూ. 8,85,100 నగదును అపహరించిన ఘటనపై కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సికింద్రాబాద్‌కు చెందిన "సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. సెప్టెంబర్ 20 తెల్లవారుజామున సుమారు 3:40 గంటల ప్రాంతంలో దుండగులు ఈ చోరీకి పాల్పడ్డారు. మిషన్‌లో ఉన్న రూ. 9,84,600 నగదులో రూ. 8,85,100 ఎత్తుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. కరీంనగర్ సీపీ ఆదేశాల మేరకు నిందితులను త్వరగా పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.



చొప్పదండి వార్త



నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేయండి : హిందూ ఉత్సవ సమితి

చొప్పదండి,ప్రభాతవార్త: హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం జరిగే సామూహిక వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు హిందూ ఉత్సవ సమితి నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక బ్రహ్మం గారి దేవాలయంలో ఉత్సవ సమితి సభ్యులు సమావేశం నిర్వహించి గణనాథుల నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధ, ఐక్యతతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సామూహిక నిమజ్జనోత్సవంలో ఆత్మీయ హిందూ బంధువులు, భక్తులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సామూహిక నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పడకంటి కృష్ణ, వ్యవస్థ ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, ఉత్సవ సమితి అధ్యక్షులు ఎన్నం మునిందర్ నాయకులు దండే లింగయ్య, చిలుకూనూరి లక్ష్మీరాజం, దండే సత్యానందం, మంచికట్ల మల్లేశం, అనుకారి సాయికృష్ణ, బొద్దుల కోటేశ్వర్, తాడూరి విజ్ఞానచారి, చేల్లోజు శ్రీనివాస్, నాగభూషణం, తిరుపతి తదితరులు ఉన్నారు.

22న జిల్లాస్థాయి నెట్ బాల్ ఎంపిక పోటీలు

మల్యాల, ప్రభాతవార్త; జగిత్యాల జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఈనెల 22న మంగళవారం మల్యాల మండల కేంద్రం లోని శ్రీ వాగ్దేవి హైస్కూల్ క్రీడా మైదానం లో జిల్లాస్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించ నున్నట్లు జగిత్యాల జిల్లా నెట్ బాల్ అసోసి యేషన్ అధ్యక్షులు ఎం ఏ అరిఫుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్ లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 1 నవంబర్ 2010 తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులనీ. ఈ టోర్నమెంట్ పాల్గొనే క్రీడాకా రులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోల తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు, మరిన్ని వివరాలకు అక్షయ్,శ్రీ వాగ్దేవి హైస్కూల్, పి.ఈ.టి 8179705955 నంబర్ లో సంప్రదించాలన్నారు,

ప్రమాదకరమైన ఇనుప స్తంభం.. ఆపై వేలాడే తీగలు!



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండల కేంద్రం లోని శివాలయం వద్ద విద్యుత్ స్తంభం ప్రమా దకర స్థితిలో ఉంది, ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన ఈ విద్యుత్ స్తంభం కు కేబుల్ నెట్ తీగలు కూడా వలయంగా మారడంతో అవి నేలకు తాకే విధంగా ప్రమాదకరంగా మారాయి, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఈ దారిలో ముఖ్యంగా రాత్రి వేళ లో వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు, ప్రమాదకరంగా దారి వెంబడే ఉన్న ఇనుప స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు,

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్వెడ్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఆదివారం పోలీసు లు స్వాధీనం చేసుకు న్నారు. ఇరుకుళ్ల వాగు నుండి ఇసుకను తరలిస్తుండగా గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు వాహనాలను తనిఖీ చేసి పట్టుకున్నారు. ఈ ఘటనలో అక్రమ రవాణాకు పాల్పడుతున్న దుర్వెడ్ గ్రామానికి చెందిన గాజుల శివకృష్ణ, తోట వినయ్, శ్రీరామోజు తిరుపతిలపై కేసు నమోదు చేసి, 3 ట్రాక్టర్లు, ట్రైలర్లను సీజ్ చేసినట్లు రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

రైతుల సంక్షేమానికి కృషి చేస్తా

చందుర్తి సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్

చందుర్తి: ప్రభాతవార్త

రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని చందుర్తి (సింగిల్ విండో) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గసికంటి ప్రభాకర్ అన్నారు. చందుర్తి సింగిల్ విండో చైర్మన్ గా నియామకమైన ప్రభాకర్ ను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, సహకార సంఘం సభ్యులు ఆయనను కలిసి పూలమాలలు. శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు జిల్లా నాయకత్వానికి. మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధియే





ధ్యేయంగా అందరి సహకారంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. సొసైటీ ద్వారా రైతులకు అందాల్సిన సేవలను మరింత వేగవంతం చేస్తానని వెల్లడించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రభాకర్ 35 సంవత్సరాలుగా నమ్మిన బంటుగా ఉంటూ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేయడంతో చైర్మన్ పదవి వరించింది,

వేములవాడ కాంగ్రెస్‌లో సంగ స్వామి అలక

పార్టీ కోసం 30 ఏళ్ల కష్టం.. పదవుల కేటాయింపులో అన్యాయం?

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



నూతన కమిటీల ప్రక్రియ – సీనియర్లలో అసంతృప్తి:వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, నూతన కమిటీల ఏర్పాటు మరియు పదవుల కేటాయింపు ప్రక్రియ తీవ్ర దుమారాన్ని రేపుతోంది. దశాబ్దాలుగా పార్టీకి నమ్మకమైన సైనికుడిగా సేవలు అందిస్తున్న సీనియర్ నాయకుడు సంగా స్వామి యాదవ్‌కు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది.మూడు దశాబ్దాల సుదీర్ఘ పార్టీ సేవ:రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ రూరల్ మండలం బాలరాజ్ పల్లి గ్రామానికి చెందిన వెనుకబడిన తరగతుల (యాదవ) సామాజిక వర్గానికి చెందిన ఈ సీనియర్ నేత, 1993 నుంచి ఏ ఇతర పార్టీలలోకి మారకుండా నిరంతరం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. 199395 కాలంలో భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ఎస్‌యూఐ) అధ్యక్షుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం రాజన్న సిరిసిల్లా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారనే విషయాన్ని పార్టీ సమర్పించిన దరఖాస్తు పత్రాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రజా ఆదరణ మరియు సామాజిక సేవలు:2001లో శాత్రాజుపల్లి మండలి ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడిగా (ఎంపీటీసీ) విజయం సాధించడంతో పాటు, 2019 స్థానిక సంస్థల ఎన్నికల్లో వేములవాడ 1వ వార్డు కౌన్సిలర్‌గా 51 శాతం భారీ ఓటు బ్యాంకుతో గెలుపొందిన సంగా స్వామి యాదవ్, పార్టీ వేములవాడ నుండి సిరిసిల్లా వరకు చేపట్టిన పాదయాత్రలు, బహిరంగ సభల నిర్వహణ మరియు కరోనా కష్టకాలంలో ఇంటింటికి అన్నదాన సేవలు, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తూ ప్రజాదరణ పొందిన నేతగా ఉన్నారు.క్షేత్రస్థాయిలో పార్టీ కోసం ఎంతో కష్టపడిన ఇలాంటి సీనియర్, అనుభవజ్ఞుడైన నాయకులకు ప్రభుత్వం ప్రకటించే నూతన నామినేటెడ్ పదవుల్లోనూ మరియు స్థానిక కమిటీల్లోనూ తగిన గుర్తింపు ఇవ్వకపోతే పార్టీ నష్టపోతుందని, కేవలం నూతన నాయకత్వానికే ప్రాధాన్యమిస్తూ సీనియర్లను పక్కన పెట్టడం వేములవాడ రూరల్ కాంగ్రెస్ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని కార్యకర్తలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

ప్రజా రహదారిపై చెత్త కుప్ప

పంచాయతీ సిబ్బందిని అవమానించే ప్రయత్నంపై చర్యలు

నీలోజిపల్లిలో పంచాయతీ కార్యదర్శి కఠిన నిర్ణయం

రోడ్ నం.15-16 మధ్య చెత్త వేయడంపై గూడ అంజిరెడ్డికి రూ.500 జరిమానా

బోయిన్ పల్లి ప్రభాత వార్త

ప్రజా రహదారులపై చెత్త వేస్తూ గ్రామ పారిశుద్ధ్యానికి విఘాతం కలిగించే చర్యలను ఇకపై ఉపేక్షి ంచబోమని నీలోజిపల్లి గ్రామ పంచాయతీ స్పష్టం చేసింది. ఈ క్రమంలో రోడ్ నం.15 మరియు రోడ్ నం.16 మధ్య ఉన్న ప్రజా రహదారిపై చెత్తను కుప్పగా వేసిన ఘటనపై విచారణ జరిపిన పంచాయతీ కార్యదర్శి, నీలోజిపల్లి గ్రామానికి చెందిన గూడ అంజిరెడ్డి, శీ/ర్ నర్సయ్యపై రూ.500 జరిమానా విధిస్తూ అధికారిక నోటీసు జారీ చేశారు.పంచాయతీ వర్గాల వివరాల ప్రకారం, ప్రజా రహదారిపై అధిక మొత్తంలో చెత్త వేయడంతో ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఏర్పడినట్లు గుర్తించారు. ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శి విచారణ చేపట్టి, ప్రజా రహదారిని చెత్త వేయడానికి వినియోగించడం సరికాదని స్పష్టం చేశారు.అదే సమయంలో, ఈ ఘటనకు సంబంధించి గ్రామ పంచాయతీ సిబ్బందిని అవమానించే విధంగా వ్యవహరించేందుకు ప్రయత్నించినట్లు వచ్చిన అంశాన్ని కూడా పంచాయతీ కార్యదర్శి పరిశీలించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రజా రహదారులపై చెత్త



వేయడం, పారిశుద్ధ్యానికి ఆటంకం కలిగించడం వంటి చర్యలను నిరోధించేందుకు నిబంధనల ప్రకారం జరిమానా విధిస్తూ నోటీసు జారీ చేసినట్లు పంచాయతీ పేర్కొంది. నోటీసులో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని సంబంధిత నిబంధనలను ప్రస్తావిస్తూ రూ.500 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. జరిమానా మొత్తాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చెల్లించి అధికారిక రసీదు పొందాలని సూచించారు. అంతేకాకుండా ఇకపై ప్రజా రహదారులు, వీధులు, డ్రెయిన్లు, కాలువలు లేదా ఇతర ప్రజా ప్రదేశాల్లో చెత్త, వ్యర్థ పదార్థాలు వేయరాదని పంచాయతీ స్పష్టం చేసింది. ఇలాంటి చర్యలు పునరావృతమైతే వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది."ప్రజా రహదారి ఎవరి వ్యక్తిగత ప్రదేశం కాదు"గ్రామ పారిశుద్ధం, ప్రజల రాకపోకలు మరియు ప్రజా ఆస్తుల పరిరక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని గ్రామ పంచాయతీ సూచించింది. ప్రజా రహదారిపై చెత్త వేయడం ద్వారా గ్రామ పారిశుద్ధ్య వ్యవస్థకు ఆటంకం కలిగించే చర్యలకు జరిమానా తప్పదనే సందేశాన్ని ఈ చర్య ద్వారా పంచాయతీ ఇచ్చింది.నిబంధనలు అందరికీ సమానం.. గ్రామ పారిశుద్ధం విషయంలో పంచాయతీ చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

రేపటి నుండి మండల స్థాయి క్రీడ పోటీలు

ఎం ఈ ఓ శ్రావణ్ కుమార్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో మండల స్థాయి క్రీడ పోటీలు రేపటి నుండి ప్రారంభం అవుతాయి అని మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ క్రీడా పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంజయ్యకు అవార్డు

చందుర్తి: ప్రభాతవార్త



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పని చేస్తున్న మెడికాల అంజయ్య అవార్డు అందుకున్నారు. సెప్టెంబర్ 12వ తేదీన స్టార్ ఉత్తమ ప్రతిభ పురస్కారాలు కార్యక్రమంలో ఆన్ లైన్ లో అంజయ్య పాల్గొన్నారు. కృత్రిమ మేధస్సు యుగములో మానవ మేధస్సును సద్వినియోగం చేసుకోవడం అనే అంశం అంజయ్య పాల్గొని ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ చర్చలో విద్యారంగంలో నూతన ఆవిష్కారణాలు. సాంకేతిక పరిజ్ఞానం. మానవ మేధస్సు ప్రాధాన్యత. విద్యలో అర్థవంతమైన మార్పులు అనే అంశాలపై చర్చ నిర్వహించారు . ఇందులో అంజయ్యకు ఆన్ లైన్ ద్వారా ధ్రువపత్రం అందుకున్నారు. ఉపాధ్యాయుడు అంజయ్య పలు అంశాలలో పాల్గొని పురస్కారాలు అందుకున్నారు,

జిల్లా ఉపాధ్యక్షులుగా దయ్యాల కొమురయ్య నియామకం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని విలాసాగర్ గ్రామానికి చెందిన దయ్యాల కొమురయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా ఔట్ సోర్సింగ్ ఉపాధ్యక్షులుగా దయ్యాల కొమురయ్య నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.తన నియామకం కు కృషి చేసిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

కానిస్టేబుల్ బండ అనిల్ కు ఘన సన్మానం



బోయిన్ పల్లి ప్రభాత వార్త

ఖర్దుంగ్ లా చాలెంజ్ – 72 కిలోమీటర్లు మరియు లడఖ్ మారథాన్ – 42.2 కిలోమీటర్లు వంటి అత్యంత కఠినమైన హై ఆల్టిట్యూడ్ రన్నింగ్ ఈవెంట్లను కేవలం ఒక్కరోజు వ్యవధిలో విజయవంతంగా పూర్తి చేసి, అపూర్వమైన క్రీడా ప్రతిభ, పట్టుదల, ధైర్యసాహసాలను ప్రదర్శించిన సందర్భంగా,వారి కృషిని, విజయాన్ని అభినందిస్తూ మరియు మరింతగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో,వెంకట్రావుపల్లిలోజన విజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక కన్వీనర్,విశ్రాంత మండల విద్యాధికారి,సామాజిక కార్యకర్త సి.రామరాజులక్ష్మి దంపతులుఆత్మీయంగా సత్కరించారు.వారి భవిష్యత్ క్రీడా ప్రస్థానం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షి స్తూ, హృదయపూర్వక

ప్లాస్టిక్ పై యుద్ధం ప్రకటించిన మంథని మున్సిపల్

కలర్ విస్తర్లు ఉపయోగిస్తే ఐదు వేలు ఫైన్

వినాయక నవరాత్రుల్లో ప్రత్యేక నిఘా

మంథని ప్రభాతవార్త:

ప్లాస్టిక్ ను ఉపయోగించటం మూలంగా ప్రజలు అనారోగ్య బారిన పడుతూ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని వాటిని నిర్మూలించడానికి మంథని మున్సిపాలిటీ పాలకవర్గం ప్లాస్టిక్ పైన యుద్ధం ప్రకటించారు. ఇటీవల కాలంలో మంథని మున్సిపల్ పరిధిలో అనేకమంది గుండెపోటుతో మరణించడం అదే విధంగా గుండెకు సంబంధించిన వ్యాధులు రావడం, క్యాన్సర్ కారకాలు గుర్తించడం క్యాన్సర్ రోగులు పెరగడం ఎక్కువ కావడంతో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ప్లాస్టిక్ ను మంథని పట్టణం నుండి తరిమేయడానికి ప్రత్యేక కార్యచరణ చేపట్టారు. దీనిలో భాగంగా తొలుత పట్టణంలోని కిరాణా వర్తక దుకాణదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ రహిత మంథని కి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిలో భాగంగా ప్రస్తుతం వినాయక నవరాత్రులు జరుగుతున్న సందర్భంగా వివిధ వినాయక మండపాల వద్ద భోజనాలు నిర్వహించనున్న నేపథ్యంలో తప్పనిసరిగా నిర్వాహకులు మోతు కాకు విస్తర్లు ఉపయోగించాలని కోరారు. అదేవిధంగా ప్లాస్టిక్ కవర్లను తగ్గించు కోవాలని సూచించారు. భోజనాల సమయంలో కలర్ విస్తర్లను ఉపయోగిస్తే అవి ప్రాణంతకంగా మారుతున్నాయని అన్నారు. కిరాణా దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లతోపాటు కలర్ విస్తార్లు విక్రయిస్తే రూ. 5వేలు జరిమానా విధిస్తామని ప్రకటించారు. అంతే కాకుండా వినాయక నవరాత్రుల్లో స్వయంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి వినాయక మండపాలను సందర్శిస్తూ అక్కడి నిర్వాహకులకు కలర్ విస్తార్లను ఉపయోగిస్తే కలిగే నష్టాల గురించి వివరిస్తూ మోతుకు ఆకు విస్తాలను మాత్రమే భోజనాలకు ఉపయోగించాలని వారికి సూచిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వీరు స్వయంగా మోతు కాకు విస్తార్లను కొనుగోలు చేసి వినాయక మండపాల నిర్వాహకులకు అందించారు. మున్సిపల్ పాలకవర్గం పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన ఈ ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరూ సహకరించే విధంగా ముందుకు సాగితే రానున్న రోజుల్లో మంథని



మున్సిపల్ ప్లాస్టిక్ రహిత మంథనిగా మారే అవకాశాలు ఉన్నాయి. కలర్ విస్తార్లతో ..ప్రాణాంతక వ్యాధులు వస్తాయి మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్.. కలర్ విస్తర్లను ఉపయోగిస్తే భవిష్యత్తులో ప్రాణాలను హరించే భయంకరమైన వ్యాధులు వస్తాయని అందుచేత మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజల ప్రాణాలను రక్షి చడానికి తాము ప్లాస్టిక్ రహిత మంథనిగా తీర్చిదిద్దే విధంగా ప్రయత్నం చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త తో మాట్లాడుతూ కలర్ విస్తార్లలో భోజనాలు చేస్తే అవి క్యాన్సర్ కారకాలుగా మారుతున్నాయని ప్రజలు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని తప్పనిసరిగా మోతుకాకు విస్తార్లను మాత్రమే ఉపయోగించాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ గ్లాసులను,ప్లాస్టిక్ సంబంధించిన వస్తువులను ఎక్కువ ఉపయోగించిన వారికి గుండెకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అందుచేత ప్రజలు ప్లాస్టిక్ ను దూరంగా ఉంచి ప్రాణాలను రక్షి చుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరంగా ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా చేపట్టుతున్న పోరాటానికి మున్సిపల్ ప్రపరిధిలోని ప్రతి ఒక్క వ్యాపార,వాణిజ్య సంస్థలు ,ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

సింగరేణిలో మహిళ కార్మికులకు రక్షణ కరువు

యాజమాన్యం సమాధానం చెప్పాలి

మహిళల కార్మికుల పై వేధింపులు ఆపాలి

సమస్యను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి

తీసుకెళ్తాం బీజేపీ జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు

ములుమూరి శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, కార్మికులు, శిక్షణార్థులకు పూర్తిస్థాయి భద్రత కల్పించాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉందని బీజేపీ జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ములుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం రామగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళలను వేధించే విధానాలకు స్వస్తి పలికి, అధికారుల తీరు మారాలని ఆయన స్పష్టం చేశారు.సింగరేణి గనులు, కార్యాలయాల్లో మహిళలు పనిచేసే ప్రాంతాల్లో అధికారిక ఒత్తిళ్లు, వేధింపులు ఎదురవుతున్నాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో యాజమాన్యం ఇకనైనా నిరక్ష్యాన్ని వీడి ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని కోరారు.గతంలో కూడా సింగరేణి కంపెనీలో మహిళలకు వేధింపులు ఎదురైన ఘటనలు వెలుగులోకి వచ్చినప్పటికీ,



ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యం ముందస్తు జాగ్రత్తలు, కఠినమైన భద్రతా చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు.ఇటీవల గోదావరిఖనిలో శిక్షణ పొందుతున్న 23 ఏళ్ల ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ తాండ్ర అక్షి త ఆత్మహత్య ఘటనపై ఆమె కుటుంబ సభ్యులు సింగరేణి ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు.సింగరేణి పరిధిలోని అన్ని ఏరియాలు, డివిజన్లలో మహిళా భద్రతా వ్యవస్థను బలోపేతం చేసి, ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీస్ హెల్ప్‌లైన్, షీ టీమ్స్ వివరాలను మహిళలకు సులభంగా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. లేనియెడల కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు దండే లక్షీ ్మనారాయణ మెరుగు శ్రీకాంత్ సెంటనరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ తీగల శ్రీధర్ పాల్గొన్నారు

గోదావరిఖని నుండి దర్యాపూర్ మోడల్ స్కూల్ వరకు బడి బస్ సేవలు ఏర్పాటు

చేసినందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

దర్యాపూర్ మోడల్ స్కూల్ ప్రధానాచార్యులు డాక్టర్ కేసరి సంతోష్ కుమార్

మంత్రి స్వగ్రామంలో కలిసి చిరుసత్కారంతో సన్మానం

బోయింగ్ సుకన్య స్టెమ్ ల్యాబ్ ఏర్పాటుపై హర్షం

ముత్తారం, ప్రభాతవార్త:గోదావరిఖని నుండి ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్ వరకు ప్రత్యేక బడి బస్ సేవలు ఏర్పాటు చేసినందుకు గాను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు దర్యాపూర్ మోడల్ స్కూల్ ప్రధానాచార్యులు డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. ఆదివారం తెలంగాణ మోడల్ స్కూల్ దర్యాపూర్ ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సహా మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుని వారి స్వగ్రామంలో కలిశారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన 26 బోయింగ్ సుకన్య స్టెమ్ ల్యాబ్ ల కి సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి ఏకైక పాఠశాలగా తమ దర్యాపూర్ మోడల్ స్కూల్‌ను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మంత్రి వర్యులను చిరు సత్కారంతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. పాఠశాలను సందర్శించవలసిందిగ్బా ఈ బోయింగ్ సుకన్య స్టెమ్ ల్యాబ్ కు నీతి ఆయోగ్ అధికారిక అనుమతి మంజూరి కూడా వచ్చిన శుభ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ, దరియాపూర్ మోడల్ స్కూల్‌ను తెలంగాణకే తలమాణికంగా నిలిపిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష, జిల్లా విద్యాధికారి శారద, జిల్లా ఏఎంఓ డాక్టర్ పి.ఎం. షేక్, ముత్తారం మండల విద్యాధికారి నలుమాసు హరిప్రసాద్, గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ప్రజా ప్రతినిధులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారని ప్రధానాచార్యులు డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

మంథని వార్త



బెల్ట్ షాపులు బంద్ చేయాలి సర్పంచ్ కి వినతి పత్రం అందించిన గ్రామస్తులు



మంథని రూరల్ ప్రభాతవార్త

మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామపంచాయతీలో పూర్తిస్థాయిలో బెల్ట్ షాపులను బందు చేయాలని ఆదివారం గ్రామస్తులు సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. గతంలో బెల్ట్ షాపులు బందు చేస్తామని చెప్పినప్పటికీ బెల్ట్ షాప్ యజమానులు బంద్ చేయకపోవడంతో ఆదివారం మరోసారి సర్పంచ్ రజిత శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ ఉప సర్పంచ్ పర్వతాలు యాదవ్, పాలకవర్గ సభ్యులు బండి లావణ్య శంకర్, తగరం రాణి, గువ్వల రాజు, జంజర్ల శశికళ ప్రభు, పంచిక దేవేందర్, గుడిమల్ల తిరుపతి, గంట ప్రశాంత్, బర్ల రజిత సురేందర్ లు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం నుండి గ్రామంలో ఎవ్వరు బెల్టు షాపులు నిర్వహించి మద్యం అమ్మకాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బెల్ట్ షాపు లో మద్యం అమ్మినట్లు గ్రామపంచాయతీకి ఎవరు సమాచారం అందించిన వారికి ప్రోత్సాహక బహుమతి కింద రెండు వేల రూపాయలు అందిస్తామని అలాగే ఆమ్మిన వ్యక్తికి 20వేల రూపాయలు జరిమానగా తీసుకోవడం జరుగుతుంది ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలతోపాటు గ్రామస్తులు చిలుక రవి, కాజీపేట గట్టయ్య, జంజర్ల సమ్మయ్య తోపాటు పలువురు ఉన్నారు.

ప్రతిష్టాత్మక బోయింగ్ సుకన్య స్టెమ్ ల్యాబ్‌కు దర్యాపూర్ మోడల్ స్కూల్ ఎంపిక

దేశవ్యాప్తంగా ఎంపికైన 26 పాఠశాలల్లో దర్యాపూర్ మోడల్ స్కూల్‌కు స్థానం

విద్యార్థులకు ప్రయోగాత్మక అభ్యసన అవకాశంహర్షం వ్యక్తం చేసిన దర్యాపూర్ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కేసరి సంతోష్ కుమార్

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రతిష్టాత్మక బోయింగ్ సుకన్య స్టెమ్ ల్యాబ్‌కు ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్ ఎంపికయ్యింది. భారతదేశవ్యాప్తంగా ఎంపికైన 26 పాఠశాలల్లో దర్యాపూర్ మోడల్ స్కూల్‌కు చోటు దక్కింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి ఏకైక పాఠశాలగా ప్రతిష్టాత్మక బోయింగ్ సుకన్య స్టెమ్ ల్యాబ్‌కు ఎంపిక కావడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమష్టి కృషికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని తెలిపారు. ఈ స్టెమ్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ రంగాల్లో మరింత ప్రయోగాత్మకంగా నేర్చుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వెల్లడించారు. ఈ విజయం మన ప్రయాణానికి ముగింపు కాదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థుల అభివృద్ధికి మరింత కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. ప్రధానాచార్యుడిగా తన వంతు కృషిని ఎల్లప్పుడూ కొనసాగిస్తానని, అందరి సహకారంతో భవిష్యత్తులో పాఠశాలకు మరెన్నో విజయాలు వస్తాయని ఆశిస్తున్నానని తెలిపారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి.

రెండోసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ.

సోషల్ మీడియా ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి.



బుగ్గారం ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ఇంటింటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. బుగ్గారం మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినా చెక్కులను, బుగ్గారం మండలంలోని వివిధ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియమించగా నియామక పత్రాలను మంత్రి లక్ష్మ ణ్ కుమార్ ఆదివారం రోజున బుగ్గారం మండలం శేకల్ల గ్రామంలో అందజేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల చేసిన అవినీతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించాలని మంత్రి గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతారని భావించామని అయితే అసెంబ్లీకి రాకుండానే ప్రజా సమస్యలపై చర్చించకుండా రాద్ధాంతం చేసి బయటికి వెళ్లారని మంత్రి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు నాలుగు గ్యారంటీలు అమలు చేస్తుందని రానున్న రోజుల్లో మరో రెండు గ్యారెంటీలను అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని మంత్రి లక్ష్మ ణ్ కుమార్ పిలుపునిచ్చారు.ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మంత్రి లక్ష్మ ణ్ కుమార్ స్పష్టం చేశారు. ధర్మపురిలో మూతపడిన నైట్ కళాశాలను తెరిపించడంతో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. రోళ్ళవాగు ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు అక్కపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేస్తామని రంగధాం పల్లి చెరువు కూడిక దయతో పాటు యశ్వంతరావుపేట చెరువు కూడిక తీసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీటిని అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాలకు పెద్ద ఎత్తున నిధులు తీసుకు వస్తున్నామని ఇప్పటికే ప్రభుత్వం ధర్మపురి నియోజకవర్గానికి గోదావరి పుష్కరాలకు రూ, 117 కోట్లు కేటాయించిందని అభివృద్ధి పనులకు ఆర్థిక శాఖ నుంచి అనుమతి లభించిందని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి రాత్రి పగలు తేడా లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. ధర్మపురి కి బస్ డిపో సాధించడంతోపాటు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని మంత్రి కోరారు. బుగ్గారం మండలం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి తెలిపారు. బుగ్గారం మండలంలోని 56 మంది లబ్ధిదారులకు రూ. 15,54,400 విలువైన చెక్కులను మంత్రి లక్ష్మ ణ్ కుమార్ అందజేశారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాగంగి నందయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, బుగ్గారం మండల పార్టీ అధ్యక్షులు నర్సాగౌడ్, మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్, శేకల్ల సర్పంచ్ రమేష్ సకల, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుభాష్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ధర్మపురి,ప్రభాతవార్త:

జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ సత్కారాలు పొందిన ధర్మపురికి చెందిన ఉపాధ్యాయులను 1981 ఎస్ఎస్సీ మిత్రబృందం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో నూగూరి అర్చన, రాష్ట్ర స్థాయిలో కూరగాయల చంద్రశేఖర్, జిల్లా స్థాయిలో చల్ల జనార్ధన్, జన్మంచి నర్సయ్య, ఆసం శ్రీనివాస్, దొంతుల శ్రీధర్‌లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సీతాలక్ష్మి, 1981 ఎస్ఎస్సీ మిత్రబృందం కన్వీనర్ జక్కు రవీందర్, 11వ వార్డ్ కౌన్సిలర్ జక్కు పద్మ, 1981 ఎస్ఎస్సి మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండల కేంద్రంలో సజీరా రహీముద్దీన్ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదివారం రోజున ప్రారంభించారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి అడ్లూరి తెలిపారు.మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య నందయ్య, గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు నర్సగౌడ్, మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి



బుగ్గారం ప్రభాతవార్త బుగ్గారం మండల కేంద్రంలో హిందూ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మ ణ్ కుమార్ ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని వినాయకుడిని కోరినట్లు మంత్రి తెలిపారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య, బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ ,మాజీ జెడ్పీటీసీలు రాజేందర్, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరానికి విశేష స్పంద

202 మంది రోగులకు పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ



గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో 'గంగారాం చర్మవ్యాధుల హాస్పిటల్' ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరానికి గ్రామీణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్థానిక సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చర్మ, సుఖ, కుష్ఠ వ్యాధులు, కాస్మెటాలజీ నిపుణులు డాక్టర్ యెనుగందుల నరేష్ (ఎంబీబీఎస్, డీడీవీఎల్, కాస్మెటాలజీ), వైద్యురాలు శుభాంగి రోగులను పరీక్షించి వైద్య సలహాలు అందించడంతో పాటు అవసరమైన చికిత్సను అందించారు. దమ్మన్నపేటతో పాటు ఆత్మకూరు, లక్ష్మీపూర్, భీంరాజ్‌పల్లి, గుల్లకోట తదితర సమీప గ్రామాల నుంచి వచ్చిన సుమారు 202 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కుష్ఠ వ్యాధి నిర్ధారణ పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించారు.గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యుత్తమ వైద్య సేవలను ఉచితంగా అందించిన డాక్టర్ నరేష్‌తో పాటు గంగారాం హాస్పిటల్ యాజమాన్యాన్ని స్థానిక సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్, ఉప సర్పంచ్ మామిడివల్లి రమేష్, స్థానిక

వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

తొమ్మిది రోజులపాటు అన్నదానం,అల్పాహారం.. రోజుకో ప్రత్యేక కార్యక్రమం



గొల్లపల్లి, ప్రభాతవార్త

:గొల్లపల్లి మండల కేంద్రంలోని వైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు వైశ్య సంఘం సభ్యులకు మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం అల్పాహార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా రోజుకో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రెండో రోజు గణపతికి ప్రత్యేక హారతి, నాణేలతో గణపతి తులాభారం, గణపతి ఉయ్యాల సేవ, గోసేవ, 108 రకాల భోగాలు, గణపతి హోమం, సత్యనారాయణ వ్రతం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైశ్య సంఘం సభ్యులు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా వైశ్య సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైశ్య సంఘం మండల ,పట్టణ కార్యవర్గ సభ్యులు, పలు మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

రేకుల మండపం ప్రారంభించిన మంత్రి లక్షణ్ కుమార్

బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండలం శేకల గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయం లో రేకుల మండపాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదివారం రోజున ప్రారంభించారు. హనుమాన్ దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్డు నిర్మించడం అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. శేకల్ల గ్రామ అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తానని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్శ రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ ఠాగూర్ సుధీర్ సింగ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ తన్నీరు హరీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య, మాజీ జెడ్పిటిసి నేని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

ఆధునిక సాంకేతికత ద్వారా తక్కువ వనరులతో అధిక దిగుబడులు సాధించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లిలో ఘనంగా వరి వరహాలు కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఆధునిక సాంకేతికత ద్వారా తక్కువ వనరులతో అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. శనివారం పెద్దపల్లి రంగంపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "వరి వరహాల్ము కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా సో అండ్ రీప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరి సాగులో నీటిని సమర్థవంతంగా వినియోగించిన రైతులకు ఎకరాకు 500 రూపాయల చొప్పున ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు. వరి సాగులో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించేలా రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ఎంతో ముఖ్యమని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక సాగు పద్ధతులు అవలంబించాలని తెలిపారు. అదే పాత పంటలు, పాత సాగు విధానాలను కొనసాగించడం ద్వారా ఆశించిన ఫలితాలు సాధించలేమని, ఆధునిక సాంకేతికతను వినియోగించి తక్కువ వనరులతో అధిక దిగుబడులు సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రాంతంలో సుమారు 60 వేల ఎకరాల్లో రైతులను సాంప్రదాయ వరి సాగు విధానాల నుంచి ఆధునిక సాంకేతిక పద్ధతుల వైపు మళ్లించడంలో సో అండ్ రీప్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక



రైతు సాధించిన విజయం మరెందరో రైతులకు స్ఫూర్తిగా నిలవాలని, విజయవంతమైన సాగు విధానాలను విస్తృతంగా ప్రచారం చేసి ఇతర రైతులు కూడా వాటిని అనుసరించేలా చూడాలని సూచించారు. రైతులకు ఆధునిక సాంకేతిక పద్ధతులపై మరింత అవగాహన కల్పిస్తూ, నీటి పొదుపు, శాస్త్రీయ సాగు, అధిక దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తుల సాధన దిశగా వ్యవసాయ శాఖ, సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీ కంఠయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీనాథ్, డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పెద్దపల్లి మరియు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్, హైకోర్టు అడ్వకేట్, యువ జనతా ఫౌండేషన్ అధ్యక్షుడు బుద్దార్తి నవీన్, ఎంఏఓ నాగార్జున, ఎస్ అండ్ ఆర్‌సి తరుపున సిఓఓ ఎన్. మురళీధర్, డైరెక్టర్ డి.దివ్యా రెడ్డి, ఆపరేషన్స్ మేనేజర్ సీహెచ్. వెంకట రమణ, ఎన్‌బిఎస్ హెడ్ పృథ్వీరామ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి. స్వప్నతో పాటు సంస్థ బృందం, రైతులు పాల్గొన్నారు.

బిల్డింగ్ కట్టడం చేత కాదు.. రాజకీయాలు చేస్తున్నావ్

ఎమ్మెల్యే కవ్వంపల్లిపై రసమయి ధ్వజం..

మన్నెంపల్లిలో మహిళా భవనం కూల్చివేత అన్యాయం..

అధికారులతో దొంగ నివేదికలు రాయిస్తున్నారు

అభివృద్ధి చేతగాక ప్రతిపక్షాలపై రాక్షస దాడి

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆగ్రహం

తిమ్మాపూర్, ప్రభాత వార్త మానకొండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అభివృద్ధిని విస్మరించి చిల్లర, కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికార బలంతో అధికారులను బెదిరిస్తూ, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులపై రాజకీయ యుద్ధం చేస్తున్నారని ఆరోపించారు. తిమ్మాపూర్ మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులను బెదిరించి తప్పుడు నివేదికలు: మన్నెంపల్లి గ్రామంలో గతంలో గ్రామ పంచాయతీ తీర్మానం చేసి, కలెక్టర్ నిధులతో ఆరు గుంటల స్థలంలో మహిళా భవన నిర్మాణాన్ని ప్రారంభించామని రసమయి తెలిపారు. అయితే కాంగ్రెస్ నాయకుల కక్షతో ఆ పనులను అడ్డుకోవడమే కాకుండా, బాగున్న పాత గ్రామ పంచాయతీ భవనాన్ని కూల్చివేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. గత ఎనిమిదేళ్లుగా భవనం వాడకంలో లేదని, కూలిపోయే స్థితిలో ఉందంటూ



పీఆర్ ఏఈ తప్పుడు నివేదిక తయారు చేశారని మండిపడ్డారు. మూడేళ్ల క్రితం వరకు వాడిన భవనంపై దొంగ నివేదికలిచ్చిన అధికారులపై, ప్రొటెక్షన్ ఇచ్చిన పోలీసులపై కలెక్టర్‌కు, న్యాయస్థానాలకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. 35 నెలల్లో ఒక్క భవనం కట్టించావా? బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలో 89కి పైగా మహిళా సంఘ భవనాలు నిర్మించి మహిళా సాధికారతకు కృషి చేశామని గుర్తు చేశారు. ఈ 35 నెలల కాలంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి తన సొంత నిధులతో ఏ ఒక్క గ్రామంలోనైనా మహిళా భవనాన్ని కట్టించారా అని సూటిగా ప్రశ్నించారు. మహిళలను వర్గాలుగా విడదీసి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం దుర్మార్గమన్నారు. రోడ్లు వేయకపోతే ఆమరణ దీక్ష చేస్తావా? అసెంబ్లీ సాక్షిగా రోడ్ల నిర్మాణం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే, నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ప్రజలు, సర్పంచుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను మానుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మం డలాధ్యక్షుడు రావుల రమేష్, నాయకులు దేవేందర్ రెడ్డి, నాయకులు పొన్నం అనిల్, అశోక్ రెడ్డి, సర్పంచులు ఆంజనేయులు, తార్ల తిరుపతి, శ్రీనివాస్, ఉపసర్పంచ్ తిరుపతి, నాయకులు శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన సింగిల్ విండో పాలకవర్గం

చందుర్తి ప్రభాతవార్త చందుర్తి మండలంలో చందుర్తి. సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు పాలకవర్గాలను నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. చందుర్తి సింగిల్ విండో చైర్మన్ గా గసికంటి ప్రభాకర్. సనుగుల సొసైటీ చైర్మన్ గా ఏగోలపు శ్రీనివాస్ తోపాటు డైరెక్టర్లను నియమించగా రెండు సొసైటీల చైర్మన్లతో పాటు డైరెక్టర్లు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా నియమించబడ్డ పాలకవర్గ సభ్యులు రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ రైతుల మన్నలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపే ప్రభాకర్ మండలంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు,

మాజీ జడ్పిటిసి నాగినేనిని పరామర్శించిన మంత్రి దుద్దిళ్ల

ముత్తారం, ప్రభాతవార్త:

మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావును రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రావుకు ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి వెంట మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సర్పంచ్ వనం రామచంద్రరావు, నాయకులు ఎల్లా రామ్మూర్తి, ఆరేళ్లి కొమురయ్య గౌడ్, బుజ్జి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రం సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు

గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కరువు కాటకాలు లేకుండా సంతోషంగా ఉండాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరే విధంగా మనోధైర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని రావుల చెరువుకట్టలోని హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద గణపతి హోమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ, పెద్దపల్లి భూపాలపల్లి జిల్లా వాసులందరికీ రాష్ట్ర ప్రజలందరీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని వారు కోరిన కోరికలు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు అనుకున్న పనులన్నీ సజావుగా జరిగేలా ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ప్రజల సంక్షేమం కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజా సంకల్పంతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకెళ్తూ ముందుకు నడిపిస్తున్నామని సంక్షేమంతో



పాటు అభివృద్ధిని ఈ ప్రయత్న భాగంలోనే ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సింగరేణి ప్రాంతంలో చాలా సంవత్సరాలుగా స్థిర నివాసం ఏర్పరచుకున్న వారందరికీ పట్టాలను ఆ రోజు కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజశేఖర్ రెడ్డి చాలామందికి రేగులరైజేషన్ చేయడం జరిగిందన్నారు . ఈ ప్రాంతానికి సంబంధించి ప్రత్యేకంగా గోదావరిఖని, మంచిర్యాల్ మందమర్రి, అదేవిధంగా కొత్తగూడెం, ఇల్లందు తదితర ప్రాంతాల్లో ఇంకా మిగిలిపోయిన సింగరేణి స్థలాల సంబంధించి ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని వెనివెంటనే వారికి పట్టాలు చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశించడం జరిగిందని వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కార్మికులకు గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమం ఎక్కడ కూడా విఘ్నాలు కలగకుండా పేదవాడి ఇల్లు పూర్తి స్థాయిలో పూర్తి చేసుకునే విధంగా సొంత ఇంటి కల నెరవేర్చుకునే సంకల్పంతో మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే విధంగా పేదవారికి సమావేశం అనే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు. గణేశుని ఆశీస్సులు కోరుతూ లోకకల్యాణం గురించి రాష్ట్ర కల్యాణం గురించి ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, విద్యుత్ సలహా మండలి సభ్యులు శశిభూషణ్ కాచే,కౌన్సిలర్స్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



విలీనమైన గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం కింద పని కల్పించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం నాయకులు

రోజువారి వేతనం 600 ,రూపాయలు చెల్లించాలి

.వేములవాడ టౌన్, ప్రభాతవార్త

వేములవాడ మున్సిపల్ లో విలీనమైన నాంపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దళితవాడలో సందర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ మునిసిపల్ లో తిప్పాపురం,నాంపల్లి, అయ్యోరు పల్లి, శ త్రాజుపల్లి, కోనయ్ పల్లి గ్రామాలను గత ఆరు సంవత్సరాల క్రితం విలీనం చేయడం వల్ల ఇక్కడున్న ప్రజలు పని లేక అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. విలీన గ్రామాలకు ఇప్పటికైనా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని అభివృద్ధి పేరిట ప్రజలకు పని లేకుండా



చేయడం సరైనది కాదని అన్నారు ఇప్పటికైనా ఇదేనా గ్రామాల యువతకు మహిళలకు పని కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి గురి జాల శ్రీధర్, నాంపల్లి గ్రామస్తులు పద్మ, సత్తవ్వ, మనవ, రజిత, రాజేశ్వరి, ప్రియాంక, దుర్గవ్వ, లచ్చవ్వ, సుగునవ్వ, సునీత, శారద తదితరులు పాల్గొన్నారు

గణనాథుడి వద్ద సరస్వతి పూజ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

హనుమాన్ నగర్ , 3వ వీధిలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేటి సాయంకాలం గణేశ మండపము దగ్గర విద్యార్థుల శ్రేయస్సు కోసం వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉండటం కోసం సరస్వతి మాత అనుగ్రహం ఉండాలని వారిచే సరస్వతి మాత పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ మూడో వీధి గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు కాసిడి రాజశేఖర్ రెడ్డి లావణ్య, బోయినపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డిసుమతి భీమ్ రెడ్డి



లక్ష్మారెడ్డి , కొత్త నరసింహారెడ్డిలావణ్య , ప్రహ్లాద రావు , శ్రీనాథ్ రెడ్డ మిగిలిన సభ్యుల సమక్షంలో సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు.

ఇందిరమ్మ ఇల్లు జాబితా నుండి తొలగింపుపై అందోళన

న్యాయం చేయాలని బాధితుడి వేడుకోలు

మంగళ్లపల్లిలో ఘట

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

వ్యక్తిగత కక్షలతో తనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లును జాబితాలో నుండి తొలగించరంటూ బాధితుడు కోటగళ్ల దివాకర్ వాపోయారు. ఈ మేరకు బాధితుడు మీడియా ముందు తన గోడును వెల్లబోసుకున్నాడు. మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కోటగళ్ల దివాకర్ తన పెంకుటిళ్లు శిథిలావస్థలో ఉండగా భార్య కోట్లగళ్ల శిరీష పేరుపై ఇందిరమ్మ ఇళ్లు కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నమని తెలిపారు. అయితే మొదటి విడుతలోనే తనకు ఇల్లు మంజూరు కాగా ఇందిరమ్మ కమిటి



సభ్యులు తన పేరును వ్యక్తిగత క్షక్ష్యలతో తొలగించారని దివాకర్ వాపోయారు. గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు తమకు ఇల్లు కట్టుకోకుండా చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి తనకు ఇళ్లు మంజూరు అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించి న్యాయం చేయాలని దివాకర్ కోరాడు.

బాధిత కుటుంబానికి పరామ్శ

కోనరావుపేట,రూరల్, ప్రభాతవార్త

మండలంలోని ధర్మారం గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కుల నాగరాజు మామ నూనె బాలయ్య అనే వ్యక్తి ఇటీవల ఆనారోగ్యం కారణాంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ, బీఆర్ఎస్ నేత బోయినిపల్లి వినోద్ కుమార్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామంలోని మరో పలు బాధిత కుటుంబాలను కూడా ఆయన పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పార్టీ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య, జిల్లా



సీనియర్ నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, మాజీ అగ్రహారం టెంపుల్ డైరెక్టర్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ ,ధర్మారం గ్రామ అధ్యక్షుడు నాగుల రాజు, నాయకులు పొట్లపల్లి గోపాల్ రావు, మాజీ ఉపసర్పంచ్ పొన్న పర్షరాములు, గుంగుల ప్రశాంత్, కొమ్ము ఎల్లయ్య, శ్రీరాముల బాబు ,బుజ్జయ్య, దేవయ్య తదితర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బండ హన్మవ్వ భౌతికకాయానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాళి

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ ఆత్మ కమిటీ డైరెక్టర్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బండ మల్లేశం ల మాతృమూర్తి బండ హన్మవ్వ మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు. హన్మవ్వ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.అనంతరం గ్రామస్తులతో కలిసి నిర్వహించిన అంతిమ యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హన్మవ్వకు చివరి వీడ్కోలు పలికారు.

బూరుగు పల్లి లో అనేక మండపం వద్ద అన్నదానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామం లో వినాయక మండపం వద్ద అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

వినాయక ఉత్సవ సమితి సభ్యులతో పాటు హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సర్పంచ్‌ను పరామర్శించిన చల్మెడ



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని సుద్దాల గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు తాత కుంటెల్లి రాజమల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇక్కడ వేములవాడ అర్బన్ సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, సర్పంచ్లు జలగం అరవింద్, జిన్న అనూష అనిల్, మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ కాశవేణి మహేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్, వార్డ్!! సభ్యులు మాసం బాబు, నాయకులు మాసం సుమన్, ఉప్పుల ప్రదీప్, కచ్చకాయల మహేష్, ఆంజనేయులు నాగరాజు, రాజయ్య, గణేష్, మల్లయ్య, ఆంజనేయులు, కాంత్తయ్య, శంకరయ్య, శ్రీనివాస్, రాకేష్, అనిల్, అన్వేష్, నర్సయ్య, శ్రీనివాస్, యోసేపు తదితరులు ఉన్నారు.

క్టరీంనగర్ జిల్లాలో కలకలం: గ్యాస్ కట్టర్లతో వరుస ఎస్‌బీఐ

ఏటీఎంల ధ్వంసం.. రూ. 15 లక్షల నగదు అపహర

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:కరీంనగర్ జిల్లా పరిధిలో అంతర్రాష్ట్ర దుండగుల ముఠా అర్ధరాత్రి వేళ వరుస చోరీలకు పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పక్కా ప్రణాళికతో వచ్చిన ఈ ముఠా, కరీంనగర్ రూరల్ పరిధిలోని తిమ్మాపూర్ స్టేజీ వద్ద ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంను, ఆ తర్వాత దుర్శేడ్ వద్ద ఉన్న మరో ఎస్‌బీఐ ఏటీఎంను లక్ష్యంగా చేసుకుంది. గ్యాస్ కట్టర్లతో మిషన్లను ధ్వంసం చేసి దాదాపు రూ. 15 లక్షల నగదుతో పరారయ్యారు.గ్యాస్ కట్టర్లు, స్ప్రేలతో పక్కా ప్లాన్:పోలీసుల కథనం ప్రకారం.. ఈ దొంగల ముఠా తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో స్కార్పియో వాహనంలో పెద్దపల్లి వైపు నుండి వచ్చింది. ఆధారాలు లభించకుండా ఉండేందుకు తిమ్మాపూర్ ఏటీఎంలోని సీసీ కెమెరాలపై నల్లటి స్ప్రే చల్లారు. అనంతరం



గ్యాస్ కట్టర్లతో ఏటీఎం మిషన్‌ను కట్ చేసి రూ. 7,13,400 నగదును దోచుకెళ్లారు.తిమ్మాపూర్ చోరీ అనంతరం తిరిగి పెద్దపల్లి వైపు వెళ్తూ, మార్గమధ్యలోని దుర్శేడ్ ఎస్‌బీఐ ఏటీఎంను కూడా అదే శైలిలో గ్యాస్ కట్టర్లతో ధ్వంసం చేసి మిగిలిన నగదును అపహరించారు. రెండు ఏటీఎంలలో కలిపి మొత్తం రూ. 15 లక్షల వరకు నగదు చోరీకి గురైనట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ ముఠా ఇతర రాష్ట్రాలకు చెందినదిగా అనుమానిస్తున్నారు.రంగంలోకి క్లూస్ టీమ్, ప్రత్యేక బృందాలు:ఆదివారం ఉదయం వాకింగ్ వెళ్తున్న స్థానికులు ఏటీఎం మిషన్లు ధ్వంసమై ఉండటాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న కరీంనగర్ రూరల్, తిమ్మాపూర్ పోలీసులు సంఘటనా స్థలాలకు చేరుకుని పరిశీలించారు.క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించిన పోలీసులు.. ప్రధాన రహదారులలోని సీసీటీవీ ఫుటేజీలను జల్లెడ పడుతున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని, దర్యాప్తును వేగవంతం చేయడానికి ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించినట్లు అధికారులు తెలిపారు.కాగా ఎటిఎం లో కి ప్రవేశించడానికి ఆడవేశం తో హెల్మెట్,ముసుగు ధరించి సి సి కెమెరాలో పేస్ లు రికార్డ్ కాకుండా స్ప్రే కొట్టి దొంగ తనం చేసి నట్లుగా పోలీసులు తెలిపారు. మరోకోణం లో పాతనేరాస్తులే అయి ఉంటారని రూరల్ ఏ సి పి విజయకుమార్ అన్నారు.